ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
16
బుధవారం 23 ఆగస్టు 2017



ఆర్చరీ అకాడమీకి..

గ్రీన్ సిగ్నల్

- ఖమ్మంలో స్థలాలు పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు
- త్వరలో తాత్కాలిక శిక్షణ కేంద్రం ఏర్పాటు

జిల్లాలో ఆర్చరీ క్రీడాకారుల ఎదురు చూపులు ఫలించాయి. ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) అధికారులు నగరంలో స్థల పరిశీలన సైతం పూర్తిచేశారు. ఇక ఆమోదమే ముద్ర వేయడమే మిగిలింది...

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం

8

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా

నిర్వహించాలి



- మండపాలకు అనుమతి తప్పనిసరి
- ప్రత్యేక హెల్ప్‌లైన్: సీపీ తఫ్సీర్ ఇక్బాల్

16



ఖరీఫ్ ఖల్లాస్!



సాగర్ ఆయకట్టులో పెరుగుతున్న నారుమడులు



పాలేరు జలాశయం



వైరా రిజర్వాయర్

- సాగర్ ఆయకట్టులో వరిసాగుపై సన్నగిల్లుతున్న ఆశలు
- నెలాఖరుకే సేద్యానికి అవకాశం
- అవసరమైతే ముందస్తు రబీ
- కార్యాచరణ సిద్ధం చేస్తున్న వ్యవసాయశాఖ

జిల్లాలోని సాగర్ ఆయకట్టులో ఖరీఫ్ మళ్లీ సంకట స్థితిలో పడింది. వరుసగా మూడేళ్లు పంట కోల్పోయిన రైతులకు ఈసారీ ఆ పరిస్థితి తప్పేలా లేదు. కృష్ణానదిపై రాష్ట్ర పరిధిలోని ప్రాజెక్టులు నీరులేక వెలవెలబోతుండంతో జిల్లాకు సాగర్ జలాలు వచ్చే అవకాశాలు దాదాపు లేనట్లే.. ఇక మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ పరిధిలోనూ పరిస్థితి ఇలానే ఉంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో కొంతనీరు ఉన్నా అది ఖరీఫ్ అవసరాలకు ఏమాత్రం సరిపోదు. సాగర్ జలాలు అందుబాటులో ఉండి మధ్యలో ఒకసారి ప్రాజెక్టు నింపితేనే పంట చేతికొస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఆయకట్టులోనూ సాగు కష్టమేనని తెలుస్తోంది. ఈ క్రమంలో జిల్లా వ్యవసాయాధికారులు ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికను రూపొందిస్తున్నారు.

- కూసుమంచి/ వైరా

11

ప్రభుత్వ ఉద్యోగులు

వృత్తినైపుణ్యం పెంచుకోవాలి

- శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ లోకేష్

16



మారని తీరు

- రుణం కోసం డాక్యుమెంట్లు తీసుకుంటున్న కొందరు బ్యాంకర్లు
- రెవెన్యూ వెబ్ ల్యాండ్ చూస్తే చాలంటున్న ఉన్నతాధికారులు
- ఎస్ఎల్‌బీసీ, డీఎల్‌బీసీ నిర్ణయాలు బేఖాతరు
- పాస్‌పుస్తకాల్లో సరి చేయించుకునేందుకు తిరుగుతున్న రైతులు

అన్నదాతలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు భూములకు సంబంధించిన ఎలాంటి ఫిజికల్ డాక్యుమెంట్లు అడగొద్దు. కేవలం 'రెవెన్యూ వెబ్‌ల్యాండ్'లో సదరు రైతుకు సంబంధించిన వివరాలు సరిచూసుకొని బ్యాంకు పరిమితులకు లోబడి రుణం మంజూరు చేయాలి' ఇదీ ప్రభుత్వం రైతుల రుణాలకు సంబంధించిన చెబుతున్న మాట. కానీ జిల్లాలో కొందరు బ్యాంకర్లు ఈ విషయాన్ని పట్టించుకోకుండా రైతులను పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు అడుగుతున్నారు. దాంతో రైతులు రుణాలకోసం తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు.

- సత్తుపల్లి

11



జిల్లా ఆసుపత్రిలోని కాన్పుల వార్డు..

ఇష్టారాజ్యం..!

- జిల్లా ఆసుపత్రిలో సాయంత్రం, రాత్రి వేళల్లో అందుబాటులో ఉండని వైద్యులు, సిబ్బంది
- వారం వ్యవధిలోనే ఇద్దరు శిశువుల మృతి

11

ప్రత్యేకతలకు నిలయం.. కాళేశ్వరస్వామి ఆలయం

అశ్వారావుపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, వినాయకపురంలో నిర్మించిన శ్రీ యంత్ర రాజ సహిత కాళేశ్వరస్వామి ఆలయం ఎన్నో ప్రత్యేకతలను నిలయం. భూక్యా భిక్షం అనే గిరిజనుడు సొంత భూమిలో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. రెండు అంతస్తులతో నిర్మించిన ఈ ఆలయంలో మూలవిరాట్ ను 16అడుగుల ఎత్తున ఏకశిలతో నిర్మించారు. పానమట్టాలపైన శ్రీ చక్రం యంత్ర స్థాపితంతో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. కింది అంతస్థులో ప్రతిష్ఠించిన స్వామి విగ్రహం రెండో అంతస్తులో భక్తులకు దర్శనమిస్తుంది. ఆలయం ఎదురుగా 42 అడుగుల ఎత్తున్న ఏకశిల ధ్వజస్తంభంను ప్రతిష్ఠించారు. 14 అడుగుల ఎత్తున నందీశ్వరుని విగ్రహాన్ని నిర్మించారు. ఆలయానికి ఎదురుగా తూర్పున కోనేరు, దాని మధ్యలో మృత్యుంజయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా యాగశాల, నవ గ్రహాల విగ్రహాలను ఏర్పాటు చేయడం విశేషం. పంచాయన ఉప ఆలయాలు నిర్మించి అందులో విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శ్రీరాజ శ్యామలాదేవి మాత, శ్రీఆంజనేయ లక్ష్మణ, సీతారామలక్ష్మణుల ఆలయాలు, జంట సర్పాల విగ్రహాన్ని ఆలయం చుట్టూ ఏర్పాటుచేశారు. ఇన్ని ప్రత్యేకలతో నిర్మిస్తున్న ఈ ఆలయాన్ని ఓ గిరిజనుడు సొంత భూమిలో నిర్మించడమే కాకుండా,



నాలుగేళ్లుగా ఆయన పొలంలో, తోటల్లో వచ్చే పూర్తి ఫలసాయాన్ని ఈ ఆలయానికే వెచ్చించడం మరో విశేషం. భక్తులు ఈ ఆలయంలోని కాళేశ్వరస్వామిని దర్శించి పులకించిపోతున్నారు.

ఎస్ఎంసీలకు ఆర్‌సీనెం.382 సూచనలు

బోనకల్: ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కమిటీలకు విద్యాశాఖ ఇటీవల ఆర్‌సీనెం.382/ ఎస్ఎస్ఏ/ సీఎంవో/ టీ4/2016 ద్వారా తగు సూచనలను చేసింది. చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో విద్యార్థుల పేర్లు, ఆధార్ నెంబర్లతో పాటు ఎస్ఎంసీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను పొందుపరచాలి. మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలి. పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక సమావేశాలను నిర్వహించి వారికి హ్యాండ్‌బుక్‌లు ఇచ్చి చైతన్యపరచాలి. పాఠశాలకు, సమాజానికి మధ్య వారధిలా పనిచేసి అందరిని బడులలో భాగస్వామ్యం కల్పించేలా చూడాలి. పాఠశాలల ఆధునికీకరణ కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు సంప్రదించాలి.

ప్రమాదమే పట్టుదలను పెంచింది

సురుగురి ప్రశాంత్, తాలిపేరు ఏఈ,
దుమ్ముగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఇంటర్వ్యూ Interview

- దుమ్ముగూడెం

పేద కుటుంబంలో పుట్టినా కష్టపడి చదివి ఉద్యోగం సాధించారు సురుగురి ప్రశాంత్. అవకాశాలను అందిపుచ్చుకొంటూ, ఆశావహదృక్పథంతో విజయం సాధించారు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం..

రోడ్డు ప్రమాదం పట్టుదలపెంచింది

మాది వరంగల్ జిల్లా ధర్మసాగరం మండల కేంద్రం. నేను ఐదో తరగతి చదువుతున్న సమయంలో వ్యవసాయ పనులపై వెళ్తున్న తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సకాలంలో సరైన వైద్యం అందలేదు. దీంతో బాగా చదవాలనే పట్టుదలను వచ్చింది.

అక్క త్యాగం మరువలేనిది..

ఇంటి వద్ద బాగోగులు చూసుకోడానికి తొమ్మిదో తరగతి చదువుతున్న అక్కయ్యను చదువు మాన్పించారు. పేద వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నాకు చదువువిలువ చిన్నప్పుడే తెలిసింది. రెండెకరాల వ్యవసాయభూమి ఉన్నప్పటికీ, చిరు కిరాణాదుకాణంపై వచ్చిన ఆదాయంతోనే చదివా. అమ్మ ఎంతో ప్రోత్సహించారు. మామయ్య రాజు మార్గనిర్దేశకంతో ప్రభుత్వోద్యోగం సాధించా.

మెకానికల్ టాపర్‌ను..

2015 టీఎస్‌పీఎస్సీ పరీక్షల్లో మెకానికల్ టాపర్‌గా నిలిచాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఈసెట్‌లో ఆరో ర్యాంకు సాధించాను. పదోతరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివా. డిప్లొమా వరంగల్ ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించాను. పదో తరగతిలో 532, డిప్లొమాలో 91శాతం మార్కులు సాధించాను.

ఆ కామెంట్‌ను పాజిటివ్ తీసుకున్నాను..

డిప్లొమా ప్రాక్టికల్ పరీక్షల్లో ఇన్విజిలేటర్‌గా ఒక మేడం వచ్చారు. మెకానికల్ విద్యార్థులంతా బట్టీ పట్టి చదువుతారని వ్యాఖ్యానించారు. ఆ మాటలను నేను పాజిటివ్‌గా తీసుకున్నాను. నాటి నుంచి సబ్జెక్టును అర్థం చేసుకొని చదివేవాడిని. దీంతో ప్రయోజనం కలిగింది.

ప్రణాళికాబద్ధంగా చదవాలి..

పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక ప్రణాళికాబద్ధంగా చదవాలి. పూర్తైన ప్రతీ సబ్జెక్టును ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఉండాలి.



కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు



యోగాసనాలు సాధన చేస్తున్న చిన్నారులు

క్రీడా కిరణాలు

చదువుతో పాటు ఆటల్లో ప్రతిభచూపుతున్న తిమ్మారావుపేట జడ్పీఎస్ విద్యార్థులు
కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌లో పతకాలు సాధిస్తున్న చిన్నారులు

అదో విద్యా ఉద్యానవనం.. దానితో పాటు సుశిక్షితులైన క్రీడాకారులను తయారు చేసే క్రీడా మైదానం.. తరగతి గదుల్లో పుస్తకాలతో కుస్తీ పట్టే చిన్నారులు.. మైదానంలో వారికి ఇష్టమైన క్రీడల్లో సాధన చేస్తున్నారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌తో పాటు చదరంగంలో పతకాలు సాధించారు. ఈ ప్రాంతంలో ఎక్కడ ఆటల పోటీలు జరిగినా తిమ్మారావుపేట జడ్పీ పాఠశాల క్రీడాకారులు విజేతలుగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాల నుంచి జాతీయ స్థాయిలో ఆడే క్రీడాకారులు తయారుకావాలని ఆశిద్దాం..

- ఎన్నార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తిమ్మారావుపేట గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు. దాదాపు 330 మంది విద్యార్థులున్న పాఠశాల క్రీడామైదానంలో ప్రతీరోజు పలు ఆటల్లో సాధన చేస్తుంటారు. దీనికి పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీ ఎంతో సహకరిస్తున్నారు.

ఆత్మరక్షణకు కరాటే..

ఆత్మస్థైర్యం పెంచడానికి పలు రకాల మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. చిన్నతనంలోనే ఎటాకింగ్‌లో మెలకువలు నేర్చుకుంటే ఎంతో సహాయకారిగా ఉంటుందని క్రీడా శిక్షకులు అంటున్నారు. ప్రత్యేకంగా బాలికలకు కరాటేలో శిక్షణ ఇస్తున్నారు. అపరిచితులతో ఎలా ప్రవర్తించాలో నేర్పుతున్నారు. తప్పని పరిస్థితుల్లో ప్రత్యర్థిని నిలువరించడానికి భౌతికంగా దాడి చేసే విధానం నేర్పిస్తున్నారు.

కబడ్డీ ప్రత్యేకం..

తిమ్మారావు పేట పాఠశాల విద్యార్థులు అన్ని రకాల ఆటల్లో ప్రతిభ చూపుతున్నా కబడ్డీలో అధిక సంఖ్యలో క్రీడాకారులున్నారు. ఇటీవల కాలంలో జిల్లాలోని పలు కేంద్రాల్లో నిర్వహించిన పోటీల్లో తిమ్మారావుపేట విద్యార్థులు విజయం సాధించారు. ఉదయం, సాయంత్రం కోచ్ పర్యవేక్షణలో కబడ్డీ శిక్షణ కొనసాగుతోంది. ఎస్. శ్రావణి అనే క్రీడాకారిణి కబడ్డీలో రాణిస్తోంది. మండల, జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పతకాల పంట పండిస్తోంది. నాలుగు పర్యాయాలు రాష్ట్రస్థాయి కబడ్డీలో రాణించింది. శ్రావణి రైడర్‌గా పాయింట్లు తేవడంలో ప్రత్యేక శైలి కనబరుస్తోంది. ఆజాద్ అనే విద్యార్థి కబడ్డీలో రాష్ట్రస్థాయలో రాణిస్తున్నాడు.



కబడ్డీ అఫీషియల్స్‌తో పాఠశాల క్రీడాకారులు

కబడ్డీ రిఫరీగా రాణిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు శోభన్



విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చదిద్దడానికి పీఈటీ గుగులోతు శోభన్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నా రు. స్వతహాగా కబడ్డీ క్రీడాకారుడైన శోభన్ చిన్నారులను ప్రోత్సహిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలకు రిఫరీగా వ్యవహరిస్తున్నారు. ఎన్‌సీసీ-బీ గ్రేడ్ సర్టిఫికెట్ కలిగిన పీఈటీ విద్యార్థులకు ఆటల్లో మెలకువలతో పాటు క్రమశిక్షణను నేర్పుతున్నారు. గత వేసవిలో ప్రత్యేకంగా కబడ్డీ కోచింగ్ క్యాంపు నిర్వహించారు. దాదాపు 150 మంది యువకులు 40 రోజుల పాటు శిక్షణ పొందారు. వీరిలో నలుగురికి ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి. తిమ్మారావుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కోసం కోలాటంలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. దీని వల్ల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

మినీ లోకం



పీహెచ్‌సీ సిబ్బందిపై డీఎంహెచ్‌వో ఆగ్రహం





విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ కొండల్‌రావు .. డీఎంహెచ్‌వోతో వాగ్వాదానికి దిగిన డాక్టర్ రాజేష్

నేలకొండపల్లి: నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ కొండల్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. వైద్యశాలలో రోగులెవ్వరూ లేకపోవటంతో వైద్యులపై నిప్పులుచెరిగారు. గతంలో ఎన్నిసార్లు హెచ్చరించినా.. పనితీరు మార్చుకోలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికక్కడే వైద్యాధికారి రాజేష్‌తోపాటు నలుగురు స్టాఫ్‌నర్సులను బదిలీచేస్తూ.. ఉత్తర్వులుజారీచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న సమయంలో వైద్యాధికారి రాజేష్, డీఎంహెచ్‌వోతో వాగ్వాదానికిదిగటంతో డాక్టర్‌ను తీవ్ర స్థాయిలో మందలించారు. అత్యవసరసమయాల్లో వైద్యులు అందుబాటులో లేకుంటే ఎలాగని ప్రశ్నించారు. ఏడుగురు నర్సులు ఉంటే ఒక్కరూ అందుబాటులో ఉండటం లేదన్నారు. ఎప్పుడుచూసినా.. నేలకొండపల్లి పీహెచ్‌సీపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వైద్యశాలలో ఒక్కరోగీ లేకపోవటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

మధిర పీహెచ్‌సీలో నెలకు దాదాపు 70-80ప్రసవాలు జరుగుతుంటే నేలకొండపల్లిలో రెండులేక మూడు జరుగుతున్నాయంటూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న,చిన్న పీహెచ్‌సీల్లో సీజన్‌లో వందలమంది రోగులొస్తుంటే నేలకొండపల్లి పీహెచ్‌సీలో ఒక్కరోగి లేకపోవటంతోనే వైద్యుల పనితీరు అర్థమవుతోందన్నారు. పనితీరు సరిగాలేని వైద్యాధికారితోపాటు నలుగురు స్టాఫ్‌నర్సులను బదిలీచేశారు. మళ్లీ, మళ్లీ తనిఖీలు చేస్తానని.. పనితీరుబాగాలేని వైద్యులు, సిబ్బందిపై వేటు వేస్తానని హెచ్చరించారు.

గైనకాలజిస్టుకు వేతనం రూ.1.50 లక్షలు..

నేలకొండపల్లి ఆసుపత్రి వైద్యుడు, నర్సుల బదిలీ

పద్ధతులు మార్చుకోకపోతే వేటేనని హెచ్చరిక

నేలకొండపల్లి సీహెచ్‌సీలో పనిచేయటానికి ముందుకొచ్చే గైనకాలజిస్టుకు నెలకు రూ.1.50లక్షలు వేతనంగా చెల్లిస్తామన్నారు. పిల్లల వైద్యనిపుణులకు రూ.లక్ష వేతనంగా ఇస్తామన్నారు. సుబ్లేడు పీహెచ్‌సీలో పనిచేస్తున్న డాక్టర్ ప్రమోద్, ఎండీ(జనరల్)ని నేలకొండపల్లికి బదిలీ చేస్తునట్లు ప్రకటించారు. డాక్టర్ రాజేష్‌ను కల్లూరుకు, అక్కడపనిచేస్తున్న డాక్టర్ రాజేశ్వరిని నేలకొండపల్లికి బదిలీచేస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

విషజ్వరాలు అదుపులోనే ఉన్నాయి..

జిల్లాలో చిరుమర్రి, దేశినేనిపాలెం, నాగులవంచలో విషజ్వరాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 224 డెంగ్యూ కేసులు, 26మలేరియా కేసులునమోదైనట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. విషజ్వరాలు అదుపులోనే ఉన్నాయన్నారు.

సిబ్బందికి షోకాజ్ నోటీసులు..

నేలకొండపల్లి పీహెచ్‌సీలో చూద్దామన్నా రోగికనపడటం లేదని, ఇందుకు సిబ్బంది పనితీరు నిదర్శనమంటూ.. వైద్యులకు, సిబ్బందికి డీఎంఅండ్‌హెచ్‌వో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయ పాలనాధికారి డాక్టర్ రాజేష్, ఐడీఎస్‌పీ డాక్టర్.సురేష్ ఈ తనిఖీలో పాల్గొన్నారు.

టీడీపీ లీగల్‌సెల్ జిల్లా ప్రధానకార్యదర్శిగా తోటకూరి

ఖమ్మంలీగల్: తెలుగుదేశం పార్టీ అనుబంధ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం పట్టణానికి చెందిన న్యాయవాది తోటకూరి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు గంధం గురుమూర్తి మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. శ్రీనివాసరావు నియామకానికి రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మువ్వా నాగేశ్వరరావు, కాళ్లూరి లక్ష్మీనర్సింహారావు, చెన్నాల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గోగుల బ్రమ్మయ్య, గొల్లపూడి రామారావు, యడ్లపల్లి రమేష్, వెలమాటి శ్రీనివాసరావు హర్షం వ్యక్తంచేశారు. శ్రీనివాసరావు లీగల్‌సెల్‌ని బలోపేతం చేస్తానని తెలిపారు.



తోటకూరి శ్రీనివాసరావు

బ్యాంకు ఉద్యోగుల సమ్మె .. స్తంభించిన లావాదేవీలు

ఖమ్మం గాంధీచౌక్: జిల్లాలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సమ్మె మంగళవారం విజయవంతమైంది. బ్యాంకు ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 'యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్' ఆధ్వర్యంలో ఉద్యోగులు సమ్మెను నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో ఈ సమ్మె నిర్వహించారు. దీంతో ఖాతాదారులు కొంతమేర ఇబ్బందులకు గురయ్యారు. సమ్మెలో భాగంగా మంగళవారం జడ్పీలోని బ్రాంచి కార్యాలయం వద్ద బ్యాంకు ఉద్యోగులు మద్దతు సంఘాలదారులు ధర్నాచేసి, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు, బ్యాంకు ఉద్యోగులసంఘం నాయకులు నర్సింహారావు, చంద్రశేఖర్, నందన్, శింగు నర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయవద్దని, 13లక్షల కోట్లు మొండిబకాయిలను చట్టాలు సవరించి వసూలు చేయాలన్నారు. బకాయిదారుల పేర్లు బహిరంగ ప్రకటించాలని, బ్యాంకుల్లో ప్రస్తుతం సర్వీసు చార్జీల రూపంలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలన్నారు. ప్రైవేటు సంస్థలకు, ఫారిన్ సంస్థలకు ఈ దేశంలో బ్యాంకుశాఖలను ఏర్పాటుచేసుకోవడానికి లైసెన్స్‌లు ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. బ్యాంకులను మరింత విస్తృతపరచాలని సరిపడా సిబ్బందికి అన్ని కేడర్‌లో పూర్తిచేయాలని, కొత్త సిబ్బందిని తీసుకోవాలన్నారు. బ్యాంకులు నష్టాలపేరుతో విలీనంచేసి.. ఈ దేశంలో అయిదు లేదా ఆరు బ్యాంకులే ఉండేటట్టు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలన్నారు. గ్రాడ్యుటీ 10లక్షల పరిమితిని 20లక్షలకు పెంచాలని, మొత్తానికి ఆదాయపన్ను మినహాయింపు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమ్మెలో నాయకులు ఉద్యోగసంఘం మద్దతుదారులు, సిబ్బంది ప్రసాద్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ సమీక్షలో .. 'యూనిఫాం' రగడ

టీచర్లతో అధికారుల వాగ్వాదం ● పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

ఖమ్మంకమాన్‌బజార్: ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సమీక్షాసమావేశం రసాభాసగా సాగింది. యూనిఫాం రగడ.. అంగన్‌వాడీ టీచర్లతో అధికారుల వాగ్వివాదం తీవ్రమై గొడవకు దారితీసింది. నాలుగేళ్లుగా యూనిఫాంఇవ్వలేదని, గతంలో ఇచ్చినవి చిరిగిపోయాయని టీచర్లు వివరించగా.. అధికారులు మాత్రం యూనిఫాంలేని టీచర్లను బయటకుపంపించి సమీక్షాసమావేశం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో యూనిఫాంలేని టీచర్లు ఆందోళనకుదిగారు.



అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడుతున్న సీఐ రాజిరెడ్డి

నగరంలోని అంబేద్కర్‌కమ్యునిటీ హాల్ మంగళవారం ఈ వివాదం జరిగింది. ఆందోళన తీవ్రతరం కావటంతో అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో టూటౌన్ సీఐ రాజిరెడ్డి, ఎస్సైలు సుబ్బయ్య, రామ్ వచ్చి వివాదం గురించి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ టీచర్లకు నాలుగేళ్ల క్రితం యూనిఫాం ఇచ్చారని, అందులో కొంతమంది యూనిఫాం చిరిగిపోయాయని వివరించారు. దీంతో సమావేశానికి యూనిఫాం ధరించలేకపోతున్నామన్నారు. కాని, అధికారులు కక్షసాధింపు చర్యగా భావించి, టీచర్లను బయటకుపంపించటం ఎంతవరకు సబబు? అని ప్రశ్నించారు. అవి బయట లభించే చీరలు కాకపోటంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మునుపెన్నడూలేనివిధంగా యూనిఫాం సాకుతో అధికారులు వేధిస్తున్నారని టీచర్లు ఆవేదన వ్యక్తంచేశారు. యూనిఫాంలేని టీచర్ల వద్దనుంచి రూ.50లచొప్పున జరిమానా విధిస్తున్నారని, వాటిని ఎందుకుఖర్చుచేస్తున్నారో తెలపాలన్నారు.

ఖమ్మంనగరంలోని అంగన్‌వాడీలకు టీఏ, డీఏబిల్లులురావని, అయినా.. నెలకు రెండుసార్లు జరిగే సమావేశాలకు రూ.100కు పైగా డబ్బుఖర్చవుతున్నా అధికారులు పట్టించుకోవట్లేదని తెలిపారు. రెండేళ్లుగా స్టేషనరీ, ఆన్‌లైన్ బిల్లులు అందటంలేదని, నాలుగు నెలలుగా అద్దెలురాక ఇబ్బందులు పడుతుంటే, అధికారుల వేధింపులేంటని టీచర్లు ప్రశ్నించారు. అయితే, ఇది యూనిఫాం గొడవకాదని.. టీఆర్‌ఎస్ అనుబంధయూనియన్, సీఐటీయూ గొడవ అని.. పలువురు అంగన్‌వాడీలు సీఐ దృష్టికి తెచ్చారు. ప్రాజెక్ట్ అధికారి ఏకపక్షంగా వ్యవహరించటంతో గొడవలు జరుగుతున్నాయని వారు వివరించారు. శాఖపరమైన సమస్యలు బయటకు రానివ్వొద్దని.. మీరే సమీక్షించుకొని సర్దుకుపోవాలని సీఐ రాజిరెడ్డి సూచించారు. యూనిఫాాన్ని గౌరవించాలని, దాంతోనే సంఘంలో గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం పోలీసు బందోబస్తు నడుమ ప్రాజెక్టు సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
4
సత్తుపల్లి
బుధవారం 23 ఆగస్టు 2017
సత్తుపల్లి y కల్లూరు y తల్లాడ y పెనుబల్లి y వేంసూరు

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తిరుమలయ్య

తల్లాడ: బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తల్లాడ మండలం నూతనకల్ గ్రామానికి చెందిన కిన్నెర తిరుమలయ్య నియమితులయ్యారు. ఈమేరకు తిరుమలయ్యకు నియామకపత్రాన్ని మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సన్నే ఉదయప్రతాప్ అందజేశారు. తిరుమలయ్య విద్యార్థిదశలో ఏబీవీపీ, 2005లో జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించాలని కోరారు.

బ్యాంకు సిబ్బంది సమ్మె విజయవంతం



తల్లాడలో మూతబడిన ఎస్‌బీఐ

తల్లాడ: బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలకు వ్యతిరేకంగా యునైటెడ్‌ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో బ్యాంకుల బంద్ మంగళవారం తల్లాడ మండలంలో విజయవంతమైంది. తల్లాడలోని ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు, కుర్నవల్లిలోని ఇండియన్‌ఓవర్సీస్ బ్యాంకులు మూసివేశారు. బ్యాంకుల బంద్‌తో ఖాతాదారులు కొంత అసౌకర్యానికి గురయ్యారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

తల్లాడ: తల్లాడ మండలం నూతనకల్ సమీపంలోని మామిడితోటలో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను మంగళవారం టాస్క్‌ఫోర్సు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐలు సదానిరంజన్, ఆంజనేయులు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు పోలీసులు నూతనకల్ సమీపంలోని మామిడితోటలో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈదాడిలో కల్లూరుకు చెందిన మణికంఠ, శ్రీనివాసరెడ్డి, కల్లూరు మండలం హనుమాతండాకు చెందిన నరేష్, పుల్లయ్యబంజరకు చెందిన బాలరాజు, రాంబాబు, లక్ష్మాతండాకు చెందిన సురేష్, తల్లాడ మండలం మల్సూర్‌తండాకు చెందిన బాలను అదుపులోకి తీసుకున్నారు. వీరివద్దనుంచి రూ. 32వేలు, ఏడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. జూదరులను తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

వైద్యసేవలు మెరుగుపరచాలి

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో సరైన వసతులు లేక ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ఆసుపత్రిలో వైద్యసేవలను మెరుగుపరచాలని డిమాండ్‌చేస్తూ ప్రగతిశీల యువజనసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆసుపత్రి ఎదుట ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సూపరిటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు సరిపడా మందులు లేవని, ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో పీవైఎల్ నాయకులు వెంకటేశ్వర్లు, వీర్ల వెంకయ్య, నాగరాజు, హరికృష్ణ పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మించకపోతే కరెంట్ కట్



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో

తల్లాడ: బహిరంగ మలవిసర్జన రహిత కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని, మరుగుదొడ్డి నిర్మించనట్టయితే ఆఇంటికి కరెంట్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని తల్లాడ ఎంపీడీవో దేవరపల్లి శిరీష హెచ్చరించారు. మంగళవారం తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లాడ మండలాన్ని బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మేడి సీతరాములు, కార్యదర్శి సీహెచ్.నాగేశ్వరరావు, ఐకేపీ క్లస్టర్ కోఆర్డినేటర్ నర్సింహారావు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పైళ్ల పుల్లయ్య పాల్గొన్నారు.

రేజర్లను వెంటాడుతున్న సమస్యలెన్నో..

● తాగునీటి కొరత ● అధ్వానంగా రహదారులు ● పారిశుధ్య సమస్య ● పట్టించుకొనేవారు కరవు

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈగ్రామంలో మొత్తం 4400 జనాభా ఉండగా, ఓటర్లు 3112 మంది ఉన్నారు. సత్తుపల్లి మండలకేంద్రానికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ సమస్యలు మాత్రం స్థానికులను వెంటాడుతున్నాయి. ఈపంచాయతీ పరిధిలో కొత్తూరు శివారు గ్రామం ఉంది.

తాగునీటి సమస్య...

గ్రామంలో రెండు రక్షిత తాగునీటి ట్యాంకులున్నాయి. వీటిద్వారా వారానికి రెండు, మూడు రోజులు మాత్రమే తాగునీరు సరఫరా అవుతోందని స్థానికులు చెబుతున్నారు. గేట్ వాల్స్ సరిగా లేకపోవటం, పైప్‌లైన్ల లీకేజీలు, మెరకప్రాంతాలకు సరఫరా కావటంలేదు. నల్లాల ద్వారా అరకొరగా నీటి సరఫరా అవుతున్నా తాగేందుకు మాత్రం పనికిరావడంలేదని స్థానికులు అంటున్నారు. తాగు నీటికోసం పంట పొలాల్లోని వ్యవసాయ బావులు, బోర్లను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పొలాల్లోకి రావద్దంటూ రైతులు అడ్డుకుంటున్నారని వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంతర్గత రహదారులు లేవు...

గ్రామంలో అంతర్గత రహదారుల అభివృద్ధి అంతంతమాత్రమే. రెండేళ్లలో ఈ పంచాయతీలో ఒక్క సిమెంట్ రహదారి కూడా వేయలేదు. పంచాయతీ ఆఫీసు రోడ్డు, పాత మాలపల్లి రోడ్డు, హైస్కూలుకు వెళ్లే రోడ్డులో మెటల్ లేచి పోయి అధ్వానంగా మారింది.

సైడ్ డ్రెయిన్లు లేక ఇబ్బందులు...

గ్రామంలో సైడ్ డ్రెయిన్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురికినీరంతా రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రెయిన్లలో పూడిక తొలగించేందుకు కూడా నిధుల్లేక పరిస్థితి చేయిదాయిపోతోంది. శివారు గ్రామం కొత్తూరులో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.



గ్రామపంచాయతీ కార్యాలయం

వేధిస్తున్న వీధిలైట్ల సమస్య

గ్రామంలో రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్ల వద్ద వీధి లైట్లు వెలగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు అంటున్నారు.



పూడుకుపోయిన డ్రెయిన్, అరకొరగా నీటి సరఫరా చేస్తున్న ట్యాంక్, పనిచేయని చేతిపంపు, అధ్వానంగా రహదారి, నీటికోసం మహిళల ఇబ్బందులు

పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి



వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో

పెనుబల్లి: 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ అందజేయాలని, దీనివల్ల పిల్లలను తట్టు, పొంగు వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని డిప్యూటీ డీఎంఎండ్‌హెచ్‌వో భాస్కర్ నాయక్ తెలిపారు. మంగళవారం మండలపరిధిలోని లంకపల్లి గ్రామంలో ఆయన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ వ్యాక్సిన్‌ను పిల్లలకు వేయడంద్వారా వ్యాధుల నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు, లంకాసాగర్ పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

28నుంచి కల్లూరులో ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడలు

కల్లూరు: కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 28నుంచి 30వ తేదీ వరకు మూడు రోజులపాటుగా మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్టు మండల విద్యాశాఖాధికారి కాకర్ల రంగారావు, క్రీడా కన్వీనర్, హెచ్ఎం మాధవరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.చెన్నారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.వీరరాఘవయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించిన క్రీడాపోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. 14 నుంచి 17 సంవత్సరాల బాల, బాలికల విభాగానికి సంబంధించి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు నర్సయ్య, జయరాజు, చిన్ని పాల్గొన్నారు.



కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడలపై సమావేశం దృశ్యం

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	జయ జానకీ నాయక
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	కాటమరాయుడు

బెల్ట్ షాపులు ఎత్తివేయాలి: బీసీ సంఘం వినతి

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం రేజర్లలో బెల్ట్‌షాపులు ఎత్తివేయాలని ఎక్సైజ్ సీఐ, కల్లూరు ఏసీపీ, సత్తుపల్లి తహసీల్దార్‌కు బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ రేజర్ల గ్రామంలో 20 బెల్ట్ షాపులను ఏర్పాటుచేసి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారన్నారు. దీని వల్ల మహిళలకు, స్కూల్ పిల్లలకు ఇబ్బందులు తలెత్తుత్తున్నాయన్నారు. ఈవిషయంపై పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్, సత్తుపల్లి తహసీల్దార్ దొడ్డే పుల్లయ్య, పట్టణ సీఐ వెంకటనర్సయ్యకు వినతిపత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో బీసీ సంక్షేమ సంఘం బాధ్యులు దుస్సా వెంకటేశ్వర్లు, ఎ.రాఘవాచార్యులు, దూదిపాళ్ల రాంబాబు, మరీదు ప్రసాద్, శ్రీను, లింగమూర్తి, రంగారావు, కృష్ణ, సతీష్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

నిధులు మంజూరైనా.. అందని వేతనాలు

● జిల్లాలో రూ.40లక్షలకుపైగా బకాయిలు ● ఇబ్బందులు పడుతున్న కార్మికులు

మధిర: మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు ఐదునెలలుగా వేతనాలు రాక అనేక అవస్థలు పడుతున్నారు. వాస్తవానికి ఈఏడాది జూన్ 14వతేదీన ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న 123మంది కాంటిజెంట్ పార్ట్‌టైం స్వీపర్లకు రూ.40,52,800ల నిధులు విడుదలచేసింది. అయితే వీటిని స్వీపర్లకు పంపిణీచేయటంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. జిల్లానుంచి కొన్నిమండలాలు ఇతర జిల్లాలకు బదిలీకావటాన్ని సాకుగా చూపెట్టి వేతనాలు ఇవ్వటంలేదని స్వీపర్లు లబోదిబోమంటున్నారు. ఐదునెలల నుంచి వేతనాలు రాకపోవడంతో తాము ఇల్లు గడవక ఇబ్బందులు పడుతున్నట్టు వారు ఆదేదన వ్యక్తంచేస్తున్నారు. ం జిల్లా వ్యాప్తంగా 123మంది వివిధ పాఠశాలల్లో మండలపరిషత్ పరిధిలో కాంటిజెంట్ పార్ట్‌టైం స్వీపర్లుగా పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ.4వేల వేతనం ఇస్తున్నారు. వీరికి గత ఐయిదునెలల నుంచి వేతనాలు ఇవ్వటంలేదు. ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా వేతనాలు ఇవ్వటంలో జాప్యం చేస్తున్నారని, కలెక్టర్ స్పందించి తమకు బకాయి వేతనాలను వెంటనే విడుదలచేయాలని కోరుతున్నారు. మధిర మండలంలో 13మంది మండలపరిషత్ పరిధిలో స్వీపర్లుగా పనిచేస్తున్నారు. వేతనాలకోసం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు స్వీపర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా అధికారులు తమ బాధలను ఆలకించి వెంటనే మంజూరైన నిధులను పంపిణీ చేయాలని ఈసందర్భంగా వారు కోరుతున్నారు.

డిజిటల్ లిటరసీ శిక్షణ తరగతుల ప్రారంభం



ఈమెయిల్, నెట్‌వర్కింగ్‌పై శిక్షణనిస్తున్న దృశ్యం

వైరా: ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు పీఎంజీడీఐఎస్‌హెచ్‌ఏ ప్రోగ్రాంలో భాగంగా వైరాలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో మంగళవారం డిజిటల్ లిటరసీ శిక్షణ, అవగాహన తరగతులను ప్రారంభించారు. కళాశాల విద్యార్థులు ఈమెయిల్, నెట్‌వర్కింగ్, డిజీలాకర్, డిజిటల్ మనీట్రాన్స్‌ఫర్ గురించి పదిరోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని నిర్వాహకుడు అప్పం రమేష్, ఫ్యాకల్టీ భరత్ తెలిపారు. కార్యక్రమంలో ఆకాశాల కరస్పాండెంట్ సీహెచ్ కిరణ్‌శౌరి, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

సొసైటీ రికార్డులను పరిశీలించిన శిక్షణ కలెక్టర్



సొసైటీలో రికార్డులను పరిశీలిస్తున్న ట్రెయినీ కలెక్టర్

బోనకల్: మండలంలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం శిక్షణ కలెక్టర్ హన్మంతు కొడియా పర్యటించారు. గ్రామపంచాయతీని పరిశీలించారు. సొసైటీ కార్యలయంలో రికార్డులను తనిఖీచేశారు. రైతులకు రుణాల పంపిణీతో పాటు ఎరువులు, విత్తనాలు అందే సమాచారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పోతినేని సరస్వతి, ఎంపీటీసీ నాగమణి, సీఈవో యనమద్ది శ్రీను పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం అమలుకు ఏఐఎస్ఎఫ్ ధర్నా

బోనకల్: ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలుచేయాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆసంఘ జిల్లా సహాయ కార్యదర్శి మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెడతామని హామీఇచ్చి విస్మరించారన్నారు. అనంతరం ఆర్ఐ భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ నాగుల్‌మీరా, నాగేందర్, గణేష్, సాయి, గోపి, రజని, స్వప్న పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు వసూలుచేయాలి: కోఆర్డినేటర్

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామసంఘాల నుంచి వసూలుచేయాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే వసూలుచేయాలని మండల సమాఖ్య కోఆర్డినేటర్ రామకృష్ణ అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని స్థానిక స్త్రీనిధి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఐఎఫ్ రికవరీలో అధ్యక్షురాళ్లు వసూలుచేయడంలో శ్రద్ధ చూపించాలన్నారు. ఈసమావేశంలో ఏకేపీ ఏపీఎం బాబూరావు, జనార్ధన్, సీసీలు మన్నెం శ్రీనివాస్, పానెం కృష్ణయ్య, వీరేంద్ర, రామారావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి: ఈవోఆర్డీ

ముదిగొండ: ప్రతిఒక్కరూ మొక్కలునాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఈవోఆర్డీ తేళ్లూరి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఎల్ఎన్‌టీ వారి ఆధ్వర్యంలో మిట్టగూడెం ఎస్సీ స్కూల్లో హరితహార కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 350మొక్కలు నాటి ట్రీగార్డులు ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో ఎల్ఎన్‌టీ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సెల్వమురగన్, ఎల్ఎన్‌టీ సిగ్మెంట్ ఇన్‌చార్జ్ జయశంకర్, మండల ఇన్‌చార్జ్ వెంకటేష్, పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు ఉషారాణి, రజనీకుమారి, సంస్థ సభ్యులు ప్రవీణ్, అనిల్, వంశీ, నవీన్, ఖాసీం, సోందు, వంశీ, నాగరాజు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన టీఆర్ఎస్ మండల నాయకులు



మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

చింతకాని: మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్థానిక టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల ఆధ్వర్యంలో ఆపార్టీ మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. మండలంలోని 20 గ్రామాలకు చెందిన గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు ఎనిమిది వాహనాలలో హైదరాబాద్ వెళ్లి కలిశారు. ఈసందర్భంగా తుమ్మల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలం నుంచి ఒక్కసారిగా భారీస్థాయిలో నాయకులు వెళ్లడంతో ఆయన సంతోషం వ్యక్తం చేసినట్టు పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, కిలారు మనోహర్‌బాబు, మంకెన రమేష్, కన్నెబోయిన కుటుంబరావు, వంకాయలపాటి సత్యనారాయణ, నారపోగు వెంకటేశ్వర్లు, మరీదు అంజయ్య, పొనకల్‌రావు, సత్యరెడ్డి,సోమా నాగేశ్వరావు పాల్గొన్నారు.

నీలాద్రీశ్వర ఆలయానికి ఆర్కిటెక్ట్ ఆహ్వానం

పెనుబల్లి: ప్రముఖ శైవక్షేత్రం నీలాద్రీశ్వర ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ ఆనందసాయిని మంగళవారం హైదరాబాద్‌లో ఆలయ కమిటీ ఛైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ కలిసి ఆలయాన్ని పరిశీలించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలైన యాదాద్రి, భద్రాచలం దేవాలయాల నిర్మాణానికి సూచనలు ఇస్తున్న ఆర్కిటెక్ ఆనందసాయిని నీలాద్రీశ్వర ఆలయాన్ని సందర్శించి ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా కోరారు. దేవాలయ అభివృద్ధికి టీటీడీ రూ.1కోటి 50లక్షలు మంజూరుచేసింది. వాటితో పాటు మరిన్ని నిధులు సమకూర్చి పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా వారు కోరారు. ఆహ్వానించినవారిలో ఛైర్మన్ సత్యనారాయణతోపాటు మేనేజర్ వెంకటరమణ, షేక్ సుభాని, బెజవాడ సురేష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బోనకల్: బోనకల్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన జానపాటి వెంకటేశ్వర్లు, నాని ద్విచక్ర వాహనంపై రావినూతల వైపుకు వెళుతుండగా ప్రమాదవశాత్తు డివైడర్‌కు ఢీకొని కిందపడ్డారు.దీంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బోనకల్ 108వాహనం మరమ్మతులకు గురవ్వడంతో రెండు గంటల సేపు స్థానిక పీహెచ్‌సీలోనే ఉంచారు. మధిర నుంచి అంబులెన్స్ వచ్చి వారిని తీసుకెళ్లింది.

ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనం

బోనకల్: ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు విద్యాసాగర్ విమర్శించారు. బోనకల్‌లో మంగళవారం జరిగిన ఆపార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, నాయకులు దొంతు జ్వాల, గుగులోతు నాగేశ్వరావు, శ్రీదేవి, తాళ్లూరి సురేష్, బాలకృష్ణ, భిక్షపతి, పాల్గొన్నారు.

17ను విమోచన దినంగా ప్రకటించాలి: బీజేపీ

మధిర: సెప్టెంబర్ 17వతేదీని తెలంగాణ విమోచన దినంగా అధికారికంగా ప్రకటించాలని బీజేపీ డిమాండ్ చేసింది. మండల, పట్టణ పార్టీల ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్‌కు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న నిజాం పరిపాలన నుంచి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు స్వర్ణాకర్, రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, మండల అధ్యక్షుడు బాదిశ అర్జున్‌రావు, నాయకులు డీవీఎన్.సోమేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు, చిట్యాల శేషు, మీనుగు రాము పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

వైరా: వైరాలోని బ్రాహ్మణపల్లికి చెందిన బీరెల్లి మధు బంధువులకు వైద్య ఖర్చుల నిమిత్తం ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు రూ.20వేల సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి ఆర్థికసాయం మంజూరైంది. ఆచెక్కును మంగళవారం టీఆర్ఎస్ కార్యాలయంలో నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, కట్టా కృష్ణార్జున్‌రావు అందజేశారు. ఈకార్యక్రమంలో ధార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, ముళ్లపాటి సీతారాములు, జాలాది రామకృష్ణ, పోలూరి సైదులు, పర్సా రవి, తుమ్మల చిన్ని, షేక్ రహీం, పోల శ్రీను, కృష్ణ, గురవయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓటుబలం తగ్గలేదు: మైనారిటీ నేత తాజుద్దీన్



నియామకపత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్

కొణిజర్ల: గ్రామాలలో కాంగ్రెస్‌కు ఓటుబలం తగ్గలేదని, కాంగ్రెస్ సముద్రంలాంటిదని మైనారిటీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ తెలిపారు. మంగళవారం కొణిజర్ల పార్టీ కార్యాలయంలో మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడిగా అమ్మపాలెనికి చెందిన రంజాన్ సాహెబ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భం గా మాట్లాడుతూ త్వరలోనే అమ్మపాలెంలో భట్టి విక్రమార్క పర్యటన ఉంటుందని ఆ సందర్భంగా గ్రామంలో వెయ్యిమంది కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జట్ల శ్రీనివాసరావు, నాయకులు కొమ్మినేని కృష్ణమూర్తి, మహిళా విభాగం అధ్యక్షుడు జీజా, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదినారాయణ, మస్తాన్, గుడివాడ వెంకటేశ్వర్లు, ఏదునూరి శ్రీనువాసరావు, శ్రీను, మీరా పాల్గొన్నారు.

బీక్యతండలో శతాధిక వృద్ధురాలి మృతి

కారేపల్లి: కారేపల్లి మండలం బీక్యతండాలో నునవత్ లింగి(105) అనే శతాధిక వృద్ధురాలు మంగళవారం మృతిచెందింది. చనిపోయేంతవరకు ఎవరి సహాయం లేకుండానే తన పనులు తాను చేసుకుందని కుటుంబసభ్యులు తెలిపారు. లింగికి నలుగురు కుమారులు వున్నారు. మృతదేహాన్ని మండల సీపీఐ నాయకులు సందర్శించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

మావోయిస్టు మిలీషియా సభ్యుల అరెస్టు



పట్టుబడిన మిలీషియా సభ్యులను చూపుతున్న ఎస్ఐ సత్యనారాయణ

చర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని కలివేరు క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఇద్దరు మావోయిస్టు మిలీషియా సభ్యులను అరెస్టు చేసినట్లు చర్ల ఎస్ఐ సత్యనారాణ తెలిపారు. ఈ అరెస్టు వివరాలను ఆయన మంగళవారం వెల్లడించారు. కలివేరు క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇద్దరు వ్యక్తులు పట్టుపడ్డారు. వారిని విచారించగా మావోయిస్టు మిలీషియా సభ్యులుగా తేలింది. వారిలో మడివి అలియాస్ కోడి వినోద్, ముస్కి సోమ ఉన్నారు. వీరిది చర్ల మండలం బట్టి గూడెం గ్రామం. వీరి వద్దనుంచి మావోయిస్టులకు చేరవేసేందుకు తీసుకు వెళ్తున్న మందులు, మాత్రలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. ఇద్దరి పై కేసులు నమోదు చేసి కోర్టుకి తరలిస్తున్నామని ఎస్సై తెలిపారు. తనిఖీల్లో సివిల్, స్పెషల్ పార్టీ, సీఆర్‌ఫీఎఫ్ 141 పోలీసులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

తిరుమలాయపాలెం: రోడ్డుప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతు ఓ యువ కుడు మృతిచెందిన సంఘటన మంగళ వారం మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహబాద్ జిల్లా డోర్నకల్ మండలం అందనాలపాడు గ్రామానికి చెందిన సంద్రపట్ల శ్రీశ్రీ, బాబు కలిసి సోమవారం మండలంలోని కొక్కిరేణి బంధువుల ఇంటికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. కొక్కిరేణి క్రాస్‌రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో శ్రీశ్రీ (20) తలకు గాయం కాగా ఖమ్మలోని ఓ ప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృ తిచెందాడు. మృతుని మంగళ వారం బంధువుల ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

బావిలో పడి వ్యకి..

తిరుమలాయపాలెం: ఓ వ్యక్తి కాలుజారి బావిలోపడి మృతిచెందిన సంఘటన మంగళ వారం మండలంలోని కాకరవాయిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్తపల్లి చిన్న వెం కన్న(43) వ్యవసాయ కూలి. ఈనెల 20న చేనువద్దకు వెళుతున్నానని ఇంటినుంచి బ యలుదేరాడు. ఆరోజునుంచి నేటికీ వెం కన్న ఇంటికి చేరుకోలేదు. బంధువుల ఇళ్లవద్ద వెతికినా ఫలితంలేక పోయింది. మంగళవారం మండలంలోని సోలిపురం శివారు పీక్యా తండావద్ద వ్యవసాయ బావిలో శవమై కనిపించాడు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు, కుమారుడున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు జారిపడి..

బూర్గంపాడు: ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళ వారం బూర్గంపాడులోని ఎస్సీ కాలనీచోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఎస్సీ కాలనీకి చెందిన కంపాటి రాము(40) తమ సమీప బంధువు మృతి చెందడంతో వెళ్లి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. దాంతో తలకు రాయి తగలి ఆపస్మారక స్థితికి చేరుకో వడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు. భార్య వెంకటరమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడు..

ఖమ్మంరూరల్: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మండలంలోని కాచిరాజుగూడేనికి చెందిన యువకుడు మంగళవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం గ్రామానికి చెందిన కిషోర్‌కు మార్ (25) ఖమ్మం నుంచి హైదరాబాదు వెళుతుండగా కేసముద్రం వద్ద రైలునుంచి జారిపడి మృతిచెందాడు.

పోలియోచుక్కల వల్ల శిశువు మృతి చెందలేదు

● జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మాలతి

ఖమ్మంటౌన్: ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో పోలియోచుక్కలు వికటించడం వల్ల శిశువు మృతిచెందలేదని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, డిప్యుటీడీఎంహెచ్‌వో డాక్టర్ బి.మాలతి తెలిపారు. మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో సోమవారం జరిగిన శిశువు మృతిపై విచారణ జరిపినట్టు తెలిపారు. తల్లిపాలు శిశువు ఊపిరితిత్తులలోకి పోవడం వల్లే మృతిచెంది ఉండొచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. బోనకల్ మండలం ముష్టికుంట్లకు చెందిన అపర్ణ శనివారం మగశిశువుకు జన్మనివ్వగా సోమవారం ఉదయం పోలియోచుక్కలు వేశారన్నారు. మధ్యాహ్నం రెండుగంటల వరకు శిశువు బాగానే ఉన్నాడని, తల్లిపాలు తాగిన తర్వాతే అస్వస్థతకు గురై చనిపోయాడన్నారు. తాగిన పాలు ఊపిరితిత్తులలోకి చేరడం వల్లనే చనిపోయి ఉండవచ్చని డాక్టర్ మాలతి తెలిపారు. పోలియోచుక్కలు వల్ల ఇంత వరకు మరణాలు జరలగేదని, ఎవరూ అపోహపడవద్దని సూచించారు. సోమవారం పోలియో చుక్కలువేసిన మిగతా శిశువులు ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు.

అప్పుల భారంతో రైతు ఆత్మహత్య

వ్యవసాయ పెట్టుబడుల కోసం భారీగా అప్పులు
ఆశించిన స్థాయిలో పంటలులేక అప్పులు తీరే దారిలేక మనస్తాపం

కారేపల్లి: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గిద్దవారిగూడెంలో అప్పుభారంతో డేగల బాబయ్య (60) అనే రైతు మంగళవార ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బాబయ్య గత కొన్నెళ్ళుగా తన కున్న నాలుగెకారాలల్లో పత్తి, మిర్చి పంటసాగుచేస్తున్నాడు. ఈ నేపథయంలో వ్యవసాయ పెట్టుబడులు అధికమయ్యి అనుకున్న రీతిలో దిగుబడులు రాక నష్టాలొచ్చాయి. సారికూడా వ్యవసాయ పెట్టుబడులకోసం మూడు లక్షలు అప్పుగా తీసుకున్నాడు. రెండెకరాల్లో పత్తి సాగు చేయగా విత్తానాలు సరిగ మొలక్కెత్తక పోవడంతో మరోసారి దుక్కి దున్నుకొని తిరిగి పత్తి విత్తానాలు విత్తాడు. ఈసారి కూడ అశించిన మెరకు పత్తిపంట లేకపోడటంతో అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో మనస్థాపనికి



రైతు బాబయ్య మృతదేహం

గురైనాడు. మంగళవారం పత్తి చేనువద్దకు వెళ్ళుతున్నట్లు ఇంట్లో చెప్పివెళ్ళిన బాబయ్య మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు అన్నిచోట్ల వెదికారు. ఓ రైతుకు చెందిన వ్యవసాయబావి వద్ద చెప్పులు కనిపించడంతో అందులో నీటిని తోడగా బాబయ్య శవం బయటపడింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు,నలుగురు కుమారులుండగా ఇటీవల ఒక కుమారుడు మృతిచెందాడు.

ప్రభుత్వం ఆదుకోవాలి: అప్పుల భారంతో మృతిచెందిన బాబయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని వైరా డివిజన్ రైతు సంఘం అధ్యకుడు ముత్యాలసత్యానారాయణ, మండల అధ్యకార్యదర్శులు వడ్డె ఆజేయ్ బాబు, దాచేపల్లి కృష్ణరెడ్డి డిమాండ్ చేశారు. మృతదేహాన్ని వారు సందర్శించారు.

వందక్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

తల్లాడ: కాకినాడకు అక్రమంగా తరలిస్తున్న వందక్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మం గళవారం తెల్లవారుజామున తల్లాడ పోలీసులు పట్టుకున్నారు. లారీతోపాటు వంద క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తల్లాడ ఎస్ఐ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు తల్లాడలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఖమ్మం రూరల్ మం డలం పల్లెగూడెం నుంచి కాకినాడకు రేషన్‌బియ్యం తరలిస్తున్న లారీని పట్టుకున్నారు. లారీ, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. లారీ కోదాడకు చెందినదిగా



అక్రమంగా రేషన్‌బియ్యం తరలిస్తున్న లారీ

గుర్తించారు. లారీ డ్రైవర్ సిరిగిరి శివప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

కల్తీఉత్పత్తుల నమూనాలను లేబరేటరీకి పంపిన అధికారులు

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి పట్టణంలో సోమవారం టాస్క్‌ఫోర్స్ అదికారులు కల్తీ ఆహార పదార్థాల గోదాములపై దాడులు నిర్వహించి సీజ్ చేసిన వాటిని మంగళవారం నమూనాలను లేబరేటరీకి పంపించారు. కల్తీ జరిగినట్లుగా రిపోర్ట్ వెలువడితే నిర్వాహకుడిపై చర్యలు తీసుకుంటామని ఫడ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సత్తుపల్లి ఎస్ఐ వసంత్ తెలిపారు. దీంతోపాటు ప్యాంకింగ్‌కు సంబంధించిన ఎటువంటి అనుమతులు లేకుండా ప్యాకెట్లలో ఆహారోత్పత్తులపు విక్రయిస్తున్నారని నిర్దారణ చేశారు. పూజకు ఉపయోగించే నూనెను డబ్బాల్లో నింపి వాటికి సీల్ వేశారని దానికి అనుమతులు లేవని తేల్చిచెప్పారు. కల్తీకి ఉపయోగించే పసుపు, కారం, నూనె ముడి పదార్థాలను స్వాధీనం చేసుకుని పరీక్షకు పంపారు.



రంగు ప్యాకెట్ పరిశీలిస్తున్న
ఫుడ్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

అశ్వాపురం: మండల పరిధిలోని గొల్లగూడెం మూల మలుపువద్ద మంగళ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. భూపాలప్లి జయశంకర్ జిల్లా మంగపేటకు చెందిన తోకు నాగరాజు (31) మణుగూరు తాపీ మేస్త్రిగా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తన బైక్‌పై భద్రాచయలం నుంచి మణుగూరు వెళ్తుండగా మార్గ మధ్యలో గొల్లగూడెం వద్ద వర్షం క వస్తున్న సమయంలో బైక్ అదుపు తప్పి నాగరాజు రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయమై అక్కడి కక్కడే మృతి చెంఆదాడు. సంఘటన స్థలాన్ని అశ్వాపురం ఎస్ఐ సంతోష్ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్లాస్టింగ్ రాయి తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు

పరిస్థితి విషమం ● కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రికి తరలింపు

మణుగూరు: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ ఆవరణలో ఓ వృద్ధుడు బ్లాస్టింగ్ రాయి తగిలి తీవ్ర గాయాల పాలయ్యాడు. తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన మణుగూరు ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం మణుగూరు ఓసీలో 3 గంటల సమయంలో బ్లాస్టింగ్ నిర్వహించారు. బ్లాస్టింగ్ పని పూర్తయిన తర్వాత అధికారులు, సిబ్బంది తిరిగి వస్తుండగా.. బ్లాస్టింగ్ జరిగిన ప్రాంతానికి సుమారు 300 మీటర్ల దూరంలో రోడ్డుపై ఓ వృద్ధుడు పడి ఉన్నాడు. అధికారులు పరిశీలించగా తలకు బలమైన గాయమైంది. దీంతో అధికారులు వెంటనే మణుగూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్య సేవలు అందించిన అనంతరం సిటీ స్కాన్ నిమిత్తం కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రికి తరలించారు. సింగరేణి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఎగ్గడిగూడెం గ్రామానికి చెందిన పూసరి నర్సయ్య(64) గాయాల పాల



గాయాల పాలైన నర్సయ్య

య్యాడు. ఎగ్గడిగూడెం గ్రామం ఖాళీ చేసిన నేపథ్యంలో అతను ప్రస్తుతం ఉడతానేనిగుంపులో నివాసముంటున్నాడు. అతను ఎందుకు అక్కడకు వెళ్లాడు. గాయం ఎలా అయ్యిందన్న విషయాలు తెలియరాలేదు. అయితే బ్లాస్టింగ్ రాయి తగిలి గాయాల పాలై ఉంటాడని పలువురు భావిస్తున్నారు. పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

బ్లాస్టింగ్ ఆవరణలో ఉంటే.. అధికారులు ఏం చేస్తున్నారు?

నర్సయ్య అనే వ్యక్తి గాయాల పాలైన ప్రదేశం బ్లాస్టింగ్ జరిగిన ప్రాంతానికి 250 నుంచి 300 మీటర్ల దూరంలో ఉంది. అయితే బ్లాస్టింగ్ చేసే సమయంలో అధికారులు, సిబ్బంది బ్లాస్టింగ్ జరిగే ప్రాంతానికి 500 మీటర్ల వరకు ఎవరూ ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నాకే బ్లాస్టింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ 8 మంది సిబ్బందితో అధికారులు అంతా పరిశీలించిన తర్వాతే బ్లాస్టింగ్ చేశాం. అప్పుడు ఎవరూ లేరు అంటున్నారు. కానీ సిబ్బంది అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించకుండా బ్లాస్టింగ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. కేవలం బ్లాస్టింగ్ సిబ్బంది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పలువురు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మణుగూరు ఓసి ఆవరణలోకి ఎవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. బ్లాస్టింగ్ చేసే ముందు బ్లాస్టింగ్ ఆవరణలో వ్యక్తులు, పశువులు వంటివి ఏమీ లేకుండా చూసుకోవాలంటున్నారు. లేని పక్షంలో ఆవరణలోకి ఎవరూ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన కాంపౌండ్‌వాల్ నిర్మించాల్సిన అవసరం ఉంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	07

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	15
వందగదుల సదనం	62	39
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	21



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	4,300	4,600	4,975
మిర్చి	2,500	4,000	5,700
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	4,000	4,225	4,350
పెసలు	3,000	4,000	4,750
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	25	33
కొత్తగూడెం	24	33

షీ టీం చైతన్య గీతాల సీడీ ఆవిష్కరణ



ఖమ్మంలో సీడీ ఆవిష్కరిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం క్రైం: షీటీం చైతన్య గీతాల ఆడియోసీడీని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మంగళవారం స్పెషల్ బ్రాంచ్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతులు, మహిళలను చైతన్య పరచటంతోపాటు యువకులను ఈవ్ టీజింగ్ దుష్పరిణామాలపై జాగ్రత్త పరిచే విధంగా పాటలను రూపొందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఖమ్మం షీటీం ఇన్‌చార్జ్ సీఐ అంజలి, తదితర షీటీం బృందం, గాయనీ గాయలకులు జాన్, ఆస్మా, మిమిక్రీ సుధాకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మొయినుద్దౌలా కప్ రాష్ట్ర జట్టులో

ఇద్దరు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు



నారాయణ



నిశాంత్

ఖమ్మం స్పోర్ట్స్: ఆలిండియా మెయినుద్దౌలా గోల్డ్‌కప్- 2017 క్రికెట్ టోర్నీకి రాష్ట్ర జట్టులో ఇద్దరు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్టు జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ చేకూరి వెంకట్, హెచ్‌సీఏ జిల్లా కోఆర్డినేటర్ ఎండీ. మసూద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన టీవీఎస్ నారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గుమ్మడి నిశాంత్ మెయినుద్దౌలా క్రికెట్ టోర్నీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వారు తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులను ఎంపిక చేయడం పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరపున హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వివేక్‌కు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

9న లోక్‌అదాలత్

జిల్లా న్యాయమూర్తి లక్ష్మణ్

ఖమ్మం లీగల్: లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతోందని జిల్లా న్యాయమూర్తి ఎం లక్ష్మణ్ తెలిపారు. సెప్టెంబర్ తొమ్మిదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఆయన పోలీసు అధికారులు, న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్ లో కేసులను పరిష్కరించే విషయంలో 2012కు ముందు కేసులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మధిర, సత్తుపల్లి పరిధిలో ఎక్కువ కేసులు ఉన్నాయని, కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు తోడ్పాటు నందించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి ఒకటోతేది నుంచి ముందస్తు లోక్ అదాలత్ ప్రక్రియ ప్రారంభమవుతుందని న్యాయమూర్తి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు ప్రేమలత, లలితకుమారి, బి. జ్ఞానేశ్వరరావు, ఎం. వెంకటరమణ, వినోద్‌కుమార్, అపర్ణదేవి, రహనా, గీతారాణి, సౌమ్య, ప్రాసిక్యూటర్లు, అదనపు డైరెక్టర్ రామారావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మణ్, హాజరైన ఇతర జడ్జిలు, పోలీసులు

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం చర్చికాంపౌండ్: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖమ్మంనగరంలో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి కౌశల్‌కేంద్రంలో వివిధకోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని పీఎంకేకే నిర్వాహకుడు ఎం.రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎలక్ట్రీషియన్, నర్సింగ్, కాల్‌సెంటర్, టువీలర్ తదితర కోర్సుల్లో 18-34 ఏళ్లలోపు వారు 10వతరగతి ఆపై చదివిన వారికి అవకాశం ఉంటుందన్నారు. శిక్షణలో సాఫ్ట్‌స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ నేర్పుతారన్నారు. మహిళలకు బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆసక్తికలవారు 25లోపు దరఖాస్తుచేసుకోవాలని, వివరాలకు 9949947610 నెంబరులో సంప్రదించాలని కోరారు.

సూక్తి


మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!



2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకు వచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కాని ముందులో లేను
దాతలో ఉన్నా
కాని పీతలో లేను
రంగులో ఉన్నా
కాని చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. పృథవిత్వు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసా హారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్ !
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? :
మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి



మారని తీరు

రుణం కోసం డాక్యుమెంట్లు తీసుకుంటున్న బ్యాంకర్లు !

రెవెన్యూ వెబ్‌ల్యాండ్ చూస్తే చాలంటున్న ఉన్నతాధికారులు

ఎస్‌ఎల్‌బీసీ, డీఎల్‌బీసీ నిర్ణయాలు బేఖాతరు

పాస్‌పుస్తకాల్లో సరిచేయించుకునేందుకు రైతుల పాట్లు

సత్తుపల్లి: రైతులకు బ్యాంకర్లు రుణం ఇవ్వాలంటే ఏ విధమైన ఫిజికల్ డాక్యుమెంటు బ్యాంకుకు సమర్పించాల్సిన అవసరం లేదు. బ్యాంకర్లు రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో సదరు రైతుకు సంబంధించిన వివరాలను సరిచూసుకొని రైతు భూమి విస్తీర్ణాన్ని బట్టి ఆ యా బ్యాంకర్ల పరిమితులకు లోబడి రుణం ఇవ్వవచ్చు'.. ఇదీ రైతురుణాల గురించి జిల్లా, రాష్ట్ర అధికార యంత్రాంగం చెపుతున్న విషయం.. కానీ ఇందుకు విరుద్ధంగా జిల్లాలో కొందరు బ్యాంకర్లు రైతులను పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్ తదితర డాక్యుమెంట్లు అడుగుతూనే ఉన్నారు. దీంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఖమ్మం జిల్లాలో నకిలీ పాస్‌పుస్తకా లు, టైటిల్ డీడ్లు, ఆన్‌లైన్ పహణీలు పోర్జరీ, నకిలీవి సృష్టించి రూ.కోట్లలో రుణాలు తీసుకున్న కేసు జిల్లా అధికార యంత్రాంగాన్ని కుదిపేసింది. ఈసందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై పంట రుణం ఇవ్వాలంటే అసలు ఫిజికల్ డాక్యుమెంట్లు ఏమీ అడగవద్దని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రకటించింది. కానీ దీనికి భిన్నంగా జిల్లాలో ఇప్పటికీ కొందరు బ్యాంకర్లు రైతులను డాక్యుమెంట్లు అడగటంతో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

రుణం ఇలా ఇవ్వాలి...

పంట రుణం కోసం రైతులు బ్యాంకును ఆశ్రయిస్తే రైతులకు సంబంధించిన భూమి వివరాలను రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో బ్యాంకర్లు పరిశీలించి సరిచూసుకునే అవకాశం ఉంది. దీని కోసం ప్రతి బ్యాంకుకు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను కూడా ఇచ్చినట్లు ఇటీవల జిల్లా కలెక్టర్ సత్తుపల్లిలో విలేకరులకు తెలిపారు. రైతుకు భూమి ఉందా లేదా ? ఉంటే అది ఏ రకమైన భూమి అనేది నిర్ధారించుకొని అధికారుల పరిమితికి లోబడి సదరు రైతుకు రుణం మంజూరు చేసే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ), జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటి (డీఎల్‌బీసీ) సమావేశాల్లో కూడా నిర్ణయాలు జరిగాయని రెవెన్యూ అధికారులు చెపుతున్నారు. రెవెన్యూ వెబ్‌ల్యాండ్ ఆధారంగా రైతుకు రుణం మంజూరు చేసిన తరువాత ఇచ్చిన రుణం వివరాలను బ్యాంకర్లు ఆన్‌లైన్‌లో (లోన్‌క్రియేషన్ చార్జి) నమోదు చేయాల్సి ఉంది. ఇలా చేయటం వల్ల పలు బ్యాంకుల్లో సదరు రైతు రుణాలు పొందే అవకాశం లేదు. వెబ్ ల్యాండ్‌లో వివరాలు అందుబాటులో లేని (ఆన్‌లైన్ చేయని గ్రామాల్లో) రైతులకు సంబంధించి మాత్రమే రెవెన్యూ అధికారులు ధృవపత్రాలతో రుణం మంజూరుకు అవకాశం ఉంది.

క్షేత్ర స్థాయిలో భిన్నంగా..

రెవెన్యూ వెబ్‌ల్యాండ్ సరిచూసుకోవటం ద్వారా పంట రుణాలివ్వాలని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కొన్ని బ్యాంకుల్లో అధికారులు ఈ నిబంధనలు పాటించటం లేదనే విమర్శలున్నాయి. సత్తుపల్లిలో నకిలీ పాస్‌పుస్తకాల కుంభకోణం వెలుగులోకి రావటం కేసులు నమోదు కావటం తదితర సంఘటనల తరువాత కూడా కొందరు బ్యాంకు అధికారుల తీరు మారలేదని రైతులు ఆరోపిస్తున్నారు. రుణం కోసం బ్యాంకులకు వెళ్లామని, తమ పాస్‌పుస్తకాల్లో కొన్ని వివరాలు తప్పుగా నమోదయ్యాయని, వీటిని సరిచేయాలని కొందరు కొన్ని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఇటీవల కాలంలో తిరుగుతున్నారు. ఇది తహసీల్దార్లకు కూడా ఇబ్బందిగానే మారింది. వెబ్‌ల్యాండ్‌లో సక్రమంగా వివరాలున్నాయని, అయినా పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు ఇంకా అడగటమేంటని రెవెన్యూ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఒక రైతు సత్తుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తన పాస్‌పుస్తకాల్లో వివరాలు సక్రమంగా ఉన్నాయా లేవా తెలుసుకునేందుకు రాగా అన్ని సక్రమంగానే ఉన్నాయని చెప్పారు. రుణ ప్రయత్నాల్లో ఉన్న కొందరు రైతులు పాస్‌పుస్తకాలు సరైనవేనా కాదా సర్టిఫికేట్ కావాలంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రుణం కోసం అయితే అసలు పాస్‌పుస్తకాలు అవసరమే లేదని ఒక పక్కరెవెన్యూ అధికారులు చెపుతుండగా మరో పక్క కొందరు బ్యాంకర్లు అడుగుతున్నారంటూ రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. మిగిలిన బ్యాంకుల్లో నో డ్యూస్ కోసం కొందరు రైతులు తిరుగుతున్నారు. సత్తుపల్లిలో నకిలీ పాస్‌పుస్తకాల ద్వారా రుణాల వ్యవహారం బయటపడినప్పటికీ ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను కాలరాసి రైతులను ఫిజికల్ డాక్యుమెంట్లు అడగటం విడ్డూరంగా ఉందనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లకు విలువ లేదని, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కొత్తగా భూమి యాజమాన్యపు హక్కుల పుస్తకం విడుదలచేయనుంది. ఈ క్రమంలో ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న పుస్తకాలు దాదాపు రద్దైనట్లేనని అధికారులు అంటున్నారు.

ఇష్టారాజ్యం..!

జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పేరుకుపోయిన నిర్లక్ష్యం

సాయంత్రం, రాత్రి వేళ్లల్లో అందుబాటులో ఉండని వైద్యులు, సిబ్బంది

వారం వ్యవధిలోనే ఇద్దరు శిశువుల మృతి

ఖమ్మం టౌన్: ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం నిలువెల్లా పేరుకుపోయింది. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు పెంచేందుకు సీఎం కేసీఆర్ సర్కార్ దవాఖానాల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తూ పలు పథకాలను అమలుచేస్తుంటే సిబ్బంది వైద్యుల తీరులో మాత్రం మార్పు రావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు శిశువులు మృతిచెందడం సంచలనం కలిగిస్తోంది.



పాతభవనంలో నిర్వహిస్తున్న కాన్పుల వార్డు

పట్టించుకునేవారు లేరు..

సాయంత్రం వేళ ఎవరైనా గర్భిణికి లేదా బాలింతకు ఏదైనా సమస్య వస్తే నరకం చూడాల్సిందే. ఆ సమయంలో వారిని పట్టించుకునేవారే ఉండరు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఉండాలి. సాయంత్రం, రాత్రివేళల్లో డ్యూటీ డాక్టర్లు ఉండాలి. అయితే రెగ్యులర్ వైద్యులు కూడా ఆలస్యంగా రావడంతో కాంట్రాక్టు వైద్యులే అందుబాటులో ఉంటున్నారు. రెగ్యులర్ నర్సులు తక్కువగా ఉండటంతో కాంట్రాక్టు నర్సులే విధులు నిర్వహిస్తుంటారు. ముఖ్యంగా గైనకాలజీ విభాగంలో నర్సుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలున్నాయి. రాత్రివేళల్లో గర్భిణులు, బాలింతలకు సమస్య వస్తే ఎవ్వరూ అందుబాటులో ఉండడంలేదని, ఎవరైనాఉన్నా రోగుల గోడుపట్టించుకోరనే ఆరోపణలున్నాయి.

వారం వ్యవధిలోనే ఇద్దరు శిశువుల మృతి

ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వారం వ్యవధిలో ఇద్దరు శివువులు మృతిచెందారు. అనారోగ్యంతో సదరు శిశువులు మృతిచెందారని వైద్యులు చెబుతున్నప్పటికీ శిశువుల అనారోగ్యం గురించి వైద్యులకు, నర్సులకు చెప్పినా పట్టించుకోకపోవడం గమనార్హం. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెనికి చెందిన గర్భిణి ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటే వచ్చే నెలలో కాన్పు అవుతుందని వైద్యులు చెప్పారు. వారం క్రితం ఆమెకు విపరీతమైన నడుం నొప్పి రావడంతో ఆసుపత్రికి వస్తే ఎవరూ పట్టించుకోలేదనే ఆరోపణలున్నాయి. గర్భిణులకు అలాగే ఉంటుందని వైద్యసిబ్బంది చెప్పగా తెల్లవార్లు పురుటినొప్పులతో ఆమె మరుసటిరోజు ప్రసవించింది. అనంతరం కొంతసేపటికు శిశువు మరణించిందని నర్సులు చెప్పడంతో ఆ తల్లివేదన వర్ణనాతీతం. సోమవారం జరిగిన ఘటనలో బోనకల్లు మండలం ముష్టికుంట్లకు చెందిన మహిళ మూడు రోజుల క్రితం మగ శిశువుకు జన్మనిచ్చింది. సదరు శిశువుకు పోలియో చుక్కలు వేస్తే అనారోగ్యం పాలయ్యాడు. ఈ విషయాన్ని తల్లి వైద్యులకు నివేదించినా వారు పట్టించుకోకపోవడంతో ఆ పసివాడి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

కొత్త భవనంతో మరింత తిప్పలు

వైద్యులు, నర్సుల నిర్లక్ష్యంతో గర్భిణులు, బాలింతలు అవస్థపడుతుండగా నూతనంగా నిర్మించిన మాతా శిశు సంరక్షణ కేంద్రంతో సమస్యలు మరింత పెరిగాయి. కొత్త భవనంలో పూర్తి ఏర్పాట్లు చేయకపోవడంతో గర్భిణులు, చిన్నపిల్లల తల్లులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త భవనంలో కొన్ని పరీక్షలు, పాతభవనంలో కొన్ని పరీక్షలుచేయించుకోవాల్సి వస్తోంది.

26, 27 తేదీల్లో సబ్ జూనియర్ పుట్‌బాల్ జట్ల ఎంపికలు

ఖమ్మం స్పోర్ట్స్: రాష్ట్ర పుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో సికింద్రాబాద్ జింకానా గ్రౌండ్స్‌లో 'అండర్-14' బాలుర పుట్‌బాల్ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఆదర్శ్ ఒకప్రకటనలో తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల క్రీడాకారులు 26నఉదయం 6.30కు జింకానాగ్రౌండ్స్‌లో రిపోర్టుచేయాలన్నారు. క్రీడాకారులు 01.01.2003 - 31.12.2004 తేదీల మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్ మూడు పాస్‌పోర్టుసైజు ఫొటోలు తీసుకుని వెళ్లాలని తెలిపారు. వివరాలకోసం 9989647696 నంబరు ద్వారా సంప్రదించాలని కోరారు.

ఖరీఫ్ ఖల్లాస్..!

● సాగర్ ఆయకట్టులో వరిసాగుపై సన్నగిల్లుతున్న ఆశలు

● నెలాఖరువరకే సేద్యానికి అవకాశం ● అవసరమైతే ముందస్తు రబీ

● కార్యాచరణ సిద్ధం చేస్తున్న వ్యవసాయశాఖ

కూసుమంచి, వైరా: జిల్లాలోని నాగార్జునసాగర్ ఆయకట్టులో ఈ ఖరీఫ్‌లో వరిసాగుపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. కృష్ణానదిపై తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ప్రాజెక్టుల్లో ఆగస్టు ముగుస్తున్నా నీరు చేరకపోవడంతో ఖరీఫ్‌కు నీరందించడం కష్టంగానే కనిపిస్తోంది. వరుసగా మూడేళ్లు నీరులేక పంట కోల్పోయిన రైతులు ఈ సంవత్సరమైనా కృషమ్మ పరవళ్లతో పంటలు బాగా పండుతాయని బాధలు, అప్పులు తీరుతాయని భావించగా మరోసారి వారికి నిరాశే ఎదురవుతోంది. కృష్ణాబేసిన్‌లోని ఆల్మట్టి, నారాయణ్‌పూర్ ప్రాజెక్టుల్లోకి నీరు చేరినా.. దిగువకు విడుదల చేయకపోవడంతో జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు ఒట్టిపోతున్నాయి. కర్ణాటక రాష్ట్రం ఆలమట్టి డ్యాంఎత్తు పెంచడంతో పాటు డ్యాం నుంచి నీరు విడుదల చేయకుండా నిలువరిస్తోంది. ఫలితంగా జిల్లాలో 17మండలాల్లో సుమారు 2లక్షల 50వేల ఎకరాల ఆయకట్టులో వరిసాగు నిలిచిపోయింది. ఆగస్టు నెలాఖరు వరకు మాత్రమే ఖరీఫ్ వరిసాగుకు అనుకూలంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో నీరువచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలసాగు తప్పదని రైతులు భావిస్తున్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు పూర్తినీటిమట్టం నీటిమట్టం 885అడుగులు కాగా ప్రస్తుతం 778అడుగుల వద్ద 19.6826 టీఎంసీల నీరునిల్వ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో లేకపోవడంతో నాగార్జునసాగర్‌కు నీరొచ్చే పరిస్థితి లేదు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు. కాగా ప్రస్తుతం 500.5అడుగుల వద్ద 116.10 టీఎంసీల నీరు ఉంది. సాగర్‌లో డెడ్‌స్టోరేజ్ కంటే మరింత లోతుకు నీటినిల్వలు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

ఆయకట్టులో వరిసేద్యంపై..

నాగార్జున సాగర్ ఆయకట్టు కింద జిల్లాలో 2లక్షల 50వేల ఎకరాలు భూమిసాగవుతోంది. ప్రస్తుతం ఆయకట్టులో బోరుబావుల కింద 5వేల హెక్టార్లలో వరి సాగవుతుండగా మిగిలిన భూమి బీడుగా ఉంది. రైతులు సాగర్ నిండుతుందన్న ఆశతో నార్లు పోయగా ప్రస్తుతం అవి ముదిరిపోతున్నాయి. ఈ నెలాఖరువరకు నీళ్లు రాకపోతే వరిసేద్యానికి దాదాపు అవకాశం ఉండదు. పాలేరు జలాశయంలో ప్రస్తుతం 23అడుగులకుగాను 19.5అడుగుల మేర నీరు నిల్వ ఉంది. దిగువకు నీరు విడుదల చేయాలంటే సాగర్ డ్యాంలో నీరు పుష్కలంగా ఉండాల్సిందే..

వైరా ఆయకట్టులో గడ్డు పరిస్థితులు..

'సాగర్ ఎఫెక్ట్ మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ ఆయకట్టుపై కూడా భారీగానే ఉంది. సీజన్ ప్రారంభమై మూడు నెలలైనా రిజర్వాయర్‌లో ఆశించినస్థాయిలో నీటి లభ్యత లేదు. ఈ రిజర్వాయర్ నీటిమట్టం 18.6 అడుగులు కాగా సోమవారం సాయంత్రానికి 15.5అడుగులుగా ఉంది. గతనెల మధ్యలో కురిసిన వర్షాలతో రిజర్వాయర్ నీటిమట్టం ఏడు అడుగుల నుంచి 15.5అడుగులకు చేరుకుంది. ఇంకా మూడుఅడుగుల నీరు రిజర్వాయర్‌కు చేరాలంటే పరివాహక ప్రాంతం నుంచి భారీగా వరద రావాల్సి ఉంది. ఈ వైశాల్యం మీద నీటిమట్టం పెరుగుదల కూడా ఆలస్యమవుతుంది. ఒకవేళ వర్షాలు కురిసి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండినా ఖరీఫ్ సేద్యానికి కాలం అనుకూలంగా ఉండే పరిస్థితి లేదు. ఇప్పుడు వరినార్లు పోసినాట్లు వేయాలంటే కనీసంగా 30నుంచి40రోజుల సమయం పడుతుంది. అప్పటికి రబీ సీజన్ ప్రారంభమవుతుంది. అప్పుడు సాగు చేసినా ఆ పంట పూర్తిగా చేతికి రావాలంటే రిజర్వాయర్ మరోసారి సగమైనా నిండాల్సి ఉంటుంది. కానీ సాగర్ జలాలు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వర్షాలు, వరదలపైనే ఆధారపడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయకట్టులోని 25వేలఎకరాల్లో సాగు ప్రశ్నార్థకంగా తయారైంది.

ఏన్కూరు మండలంలో మూడేళ్లుగా..

ఏన్కూరు మండలంలోని సాగర్ ఆయకట్టు పరిధిలో గత మూడేళ్ల నుంచి ఇదే పరిస్థితి నెలకొనటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఆరికాయలపాడు, పైనంపల్లి తండా, టీకేబంజర, టీఆర్.పురం, రాజలింగాల గ్రామాలతోపాటు జన్నారంలో కొంతభాగం రైతులు సాగర్‌జలాలు రాకపోవడంతో వరినాట్లు వేయటం లేదు. ఈ ఏడాది కూడా ఇప్పటివరకు సాగర్‌కాల్వకు నీళ్లు రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

ఆయకట్టులో ముందస్తు ప్రణాళిక:

జిల్లా వ్యవసాయశాఖాధికారి విజయనిర్మల

సాగర్ ఆయకట్టులో ఈనెలాఖరులోగా నీళ్లు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. నీళ్లొస్తాయనే ఆశతో చాలా మంది రైతులు వరినార్లు పోశారు. అవి ముదిరిపోతున్నాయి. దీంతో ప్రత్యామ్నాయ మెట్టపంటల సాగుపై దృష్టి సారి స్తున్నాం. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపించాం. ఆయకట్టులో ఆరుతడి సాగుకు అవసరమైన విత్తనాలను సిద్ధం చేస్తున్నాం. జొన్న, మొక్కజొన్న, కందులు, పెసర పంటల సాగుపై రైతుల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం.

కేయూ దూరవిద్య కోర్సుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

మధిర: మధిరలోని శీలం పుల్లారెడ్డి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో (కేయూ అధ్యయన కేంద్రం) ఏ విద్యార్హతలు లేకున్నా 18సంవత్సరాలు నిండిన వారు ప్రవేశపరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి సూచించారు. 2014నుంచి 2017 నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారు, ఇంటర్, తత్సమాన కోర్సుల్లో పాసైన వారు ప్రవేశపరీక్ష లేకుండానే నేరుగా అడ్మిషన్ పొందవచ్చునన్నారు. ప్రవేశపరీక్ష దరఖాస్తులకు చివరితేదీ 31వతేదీగా నిర్ణయించినటేకట్ల పేర్కొన్నారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

మొక్కజొన్నకు వైరస్

- లబోదిబోమంటున్న రైతులు
- పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

బోనకల్: మండలంలోని నారాయణపురం, రావినూతల గ్రామాలలో మొక్కజొన్న పంటలకు వైరస్ సోకి ఎండిపోవడంతో రైతులు లబోదిబోమంటూ వ్యవసాయాధికారులను ఆశ్రయించారు. దీంతో ఏవో వాహిని మంగళవారం గ్రామాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న ఏపుగా పెరిగినప్పటికీ భూమిలో సూక్ష్మధాతువు లోపాల వల్ల కాండం కుళ్లిపోయి మొక్కజొన్న పైరు ఎండిపోతోందన్నారు. భూసార పరీక్షలు చేయించుకోని ధాతులోపాలను గుర్తించినట్టయితే కొంతమేర పంటల నష్టాన్ని నివారించవచ్చునని తెలిపారు. అదేవిధంగా.. ఒకే భూమిలో పంటల మార్పిడి చేయనందున ఇలాంటి తెగుళ్లు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రజని, కళ్యాణి, గురునాధం టీఆర్ఎస్ రైతుసంఘం నాయకులు కాకాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.


వైరస్ సోకిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఏవో

రజక సదస్సును జయప్రదం చేయాలి: సాయిబాబు

మధిర రూరల్: ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రజక సంఘం మహాసదస్సును జయప్రదం చేయాలని సంఘం మధిర డివిజన్ ప్రధాన కార్యదర్శి గడసందుల సాయిబాబు కోరారు. మంగళవారం మధిరలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం మధిర పట్టణంలో ఉదయం పదిగంటలకు మధిరలోని సాయిబాబాగుడి పంక్షన్ హాల్‌లో ఈసమావేశం నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు అల్లూరి కృష్ణ, మల్లవరపు పుల్లారావు, బండి వెంకటేశ్వర్లు, మాటూరు రామారావు, తుపాకుల నాగేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బోనకల్‌లో: రజకసంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆసంక్షేమ బోర్డు డైరెక్టర్ తమ్మారపు బ్రహ్మయ్య కోరారు. బోనకల్ మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 23న మధిరలో జరగనున్న రజకసంఘ జిల్లా సభలకు ప్రజలు అధికసంఖ్యలో రావాలని విజ్ఞప్తిచేశారు. మహాసభకు తెలంగాణ రజకసేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ వస్తున్నట్టు తెలిపారు.


మాట్లాడుతున్న రజక సంఘం నేత సాయిబాబు

‘ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి’

మధిర: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటివల్ల భవిష్యత్తు పాడవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.లలితబాబు తెలిపారు. మంగళవారం కళాశాలలో మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కె.మధు, అధ్యాపకులు పి.చంద్రశేఖర్‌రావు, జి.అరుణ, డి.వెంకటరమణ, సీహెచ్.పూర్ణచందర్‌రావు, కొండలరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

సమ్మెతో బ్యాంకుల బంద్


మూతబడ్డ బ్యాంకు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు, మామునూరు, ఎర్రుపాలెం గ్రామాల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా మంగళవారం వాణిజ్యబ్యాంకులు మూతబడ్డాయి, దీంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల ప్రారంభం

మధిర: స్థానిక టీవీఎం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లను ప్రారంభించటం జరిగిందని సెంటర్ కోఆర్డినేటర్ ఎం.నారాయణ తెలిపారు. 2017-18 విద్యాసంవత్సరానికిగాను మధిర, పరిసర గ్రామాల విద్యార్థులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు టీవీఎం హైస్కూల్లో సంప్రదించాల్సిందిగా కోరారు.

కాంగ్రెస్ శ్రేణులు సంఘటితంగా పోరాడాలి

ఎర్రుపాలెం: మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ ప్రజావ్యతిరేక కార్యకలాపాలపై సంఘటితంగా పోరాడాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మంగళవారం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సేవాదళ్ అధ్యక్షులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికలల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం భీమవరం గ్రామంలో పితృవియోగం చెందిన శీలం శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి బండారు నరసింహారావు, కడియం శ్రీనివాసరావు, అనుమోలు కృష్ణారావు, చంద్రమౌళి, బాషా, శీలం నర్సిరెడ్డి, నాగబాబు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మల్లు నందిని

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

మధిర: గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఏడోరోజు మంగళవారం కూడా కొనసాగింది. వీరి సమ్మెకు పలు ట్రేడ్ యూనియన్ సంఘాలు, పార్టీల వారు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. సీఐటీయూ నాయకులు పాపినేని రామనర్సయ్య, శీలం నర్సింహారావు, సీపీఐ నాయకుడు బెజవాడ రవిబాబు వీరి ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముvvా రామకృష్ణ అధ్యక్షతన వహించగా బి.జయరాజు, పట్టాబి, మౌలాలి, రావూరి రామారావు, రామకోటేశ్వరరావు, శంకర్, సంషుద్దీన్, సత్యనారాయణ, బీవీఆర్, రాజేశ్వరరావు, కొండలరావు, పాషా పాల్గొన్నారు

పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

మధిర: మధిర పట్టణంలో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని నగర పంచాయతీ కమీషనర్‌ను బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పారిశుధ్య సమస్యల కారణంగా దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు విషజ్వరాల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి మధిరలో విలీన గ్రామాలైన అంబారుపేట, మడుపల్లి, ఇల్లెందులపాడు గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, చిలివేరు సాంబశివరావు, సోమేశ్వరరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, నాగభూషణం, స్వర్ణాకర్, అరవింద్, సాయి పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్

మధిర టౌన్: మధిర మండలంలో మీజిల్స్-రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం ప్రత్యేక అధికారి డాక్టర్ కళావతీబాయి పరిశీలించారు. మంగళవారం మధిర మండలంలోని ఎనిమిది స్కూళ్లలో వేక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 1103 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ, సీహెచ్‌వో పద్మావతి, సూపర్‌వైజర్లు భాస్కర్‌రావు, దానయ్య, బాబూరావు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


వాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణంలు దగ్ధం

మధిర టౌన్: మధిరలోని సిద్ధారెడ్డి బజారులో షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణంలు దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. మధిర టుటౌన్‌లోని సిద్ధారెడ్డి బజారులోని మధు ఇంట్లో హైవోల్టేజీతో ఇంట్లోని టీవీ, ఫ్రిజ్, ఫ్యాన్లు దగ్ధమయ్యాయి. ఇల్లు కూడా పాక్షికంగా దెబ్బతింది. రూ .50వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు.

ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

మధిర: ఆర్టీసీలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయం ఎదుట కార్మికులు మంగళవారం రిలే నిరాహారదీక్షలను చేపట్టారు. ఈదీక్షలను సీపీఐ నాయకులు బెజవాడ రవిబాబు, తిమ్మినేని రామారావు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ.ఖాదర్ మాట్లాడుతూ సకలజనుల సమ్మె చేసిన కాలానికి వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని, ఏప్రిల్ 2017నుంచి వేతనసవరణ చేయాలని, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. గుర్తింపు సంఘమైన టీఎంయూ కార్మికుల గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని, యాజమాన్యానికి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. ఆర్టీసీలో విపరీతమైన కిలోమీటర్లు పెరుగుతున్నాయని, సింగిల్‌క్రూ డ్యూటీలు వేస్తున్నారని, అద్దెబస్సులు పెరుగుతున్నాయని, కొత్తగా రిక్రూట్‌మెంట్లు లేవని దుయ్యబట్టారు. కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు తమ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దీక్షలో టీఎస్.బాబు, సీహెచ్.మారేష్, నాగూల్‌మీరా, నారాయణ, సరస్వతి కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి డిపో కార్యదర్శి ఎంఆర్‌సీరావు అధ్యక్షత వహించగా నాయకులు విష్ణువర్ధన్‌రావు, పిచ్చేశ్వరరావు, కుమార్, కొండ, టీఎస్.రావు, జానకీ, కొండలరావు పాల్గొన్నారు.


నిరాహారదీక్షల్లో కూర్చున్న కార్మికులు

సినిమాలు

మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	నేనే రాజు.. నేనే మంత్రి
● వాసవి	లై

సీఎం కేసీఆర్ అత్యుత్తమ పాలన అందిస్తున్నారు

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్: బేగ్

బోనకల్: దేశంలోనే సీఎం కేసీఆర్ అత్యుత్తమ పాలన సాగిస్తూ పలు రాష్ట్రాల పాలకులకు ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ బుడాన్ బేగ్ అన్నారు. మండలంలోని రాపల్లి గ్రామంలో మంగళవారం ఎల్ఎంటీ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మిషన్ కాకతీయ, భగీరథ లాంటి అత్యుత్తమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్‌రాజ్, మందడపు తిరుమలరావు, బందం శ్రీను, పారా ప్రసాద్, తమ్మారపు బ్రహ్మం, తోట చలపతి, ప్రదీప్, డేవిడ్, పాపారావు, మురళి, ఇటికాల శ్రీను, కంచర్ల బాబు, వేముల ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బేగ్

ఆరుక్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

వైరా: వైరాలోని హనుమాన్‌బజారులో మంగళవారం ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఆరుక్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పౌరసరఫరాలశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోమరాజు అనే వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచిన ఆరుక్వింటాళ్ల బియ్యాన్ని మధిర సివిల్‌సప్లయి డీటీ మురళీకృష్ణ పట్టుకున్నారు. ఆతర్వాత బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.


రేషన్‌బియ్యం పట్టుకున్న అధికారులు

సినిమాలు

వైరా- వాసవీ

లై

ఏన్కూరు- లక్ష్మీనరసింహా

లై

ఆయుర్వేద వైద్యానికి సమస్యల జబ్బు

శిథిలావస్థలో భవనం

కురుస్తున్న గదులు

అరకొర మందుల సరఫరా

ఏన్కూరు: ఆయుర్వేద వైద్యానికి సమస్యల జబ్బు చుట్టుముట్టింది. శిథిలావస్థలో భవనం, కురుస్తున్న గదులు, తుప్పుపట్టిన బీరువాలు, అరకొర మందులు, అధ్వానపు పరిసరాలు తదితర సమస్యలతో ఆయుర్వేద వైద్యకేంద్రం ఇబ్బందులకు గురవుతుంది. ఈ వైద్యకేంద్రంలో ఒక డాక్టర్‌తోపాటు ఒక కాంపౌండర్, ఒక స్వీపర్ పనిచేస్తున్నారు. ప్రధానంగా ఆయుర్వేద భవనం శిథిలావస్థకు చేరి ఏక్షణంలోనైనా కూలే అవకాశముంది. వర్షం వచ్చిన సమయంలో గదులు కురుస్తుండటంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాలు కూడా అధ్వానంగా తయారయ్యాయి. వర్షాలతో ఆయుర్వేద కేంద్రం ఎదుట నీరు నిల్చి లోపలకు పోయేందుకు కూడా దారి లేకుండా ఉంది. శిథిల భవనాన్ని దృష్టిలో పెట్టుకొని


శిథిలావస్థలో ఉన్న ఆయుర్వేద వైద్యశాల


పెచ్చులూడుతున్న స్లాబు


తుప్పుపట్టిన ఇనుపబీరువా

ప్రభుత్వం ఏడాది క్రితం నూతన భవనం మంజూరు చేసినప్పటికీ అది అసంపూర్తిగానే దర్శనమిస్తుంది. డాక్టర్, సిబ్బంది శిథిల భవనంలోనే బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు బీరువాలు సైతం తుప్పుపట్టిపోతున్నాయి.

అరకొర మందులు... అవస్థలు

ఇదిలా ఉండగా ఈ వైద్యకేంద్రంలో అరకొర మందులే దర్శనమిస్తున్నాయి. దగ్గు, జలుబు, జ్వరాలు, ఉబ్బసం, వాతరోగాలు, స్త్రీలకి సంబంధించిన వ్యాధులు, కడుపు నొప్పి, నరాల బలహీనత, హర్షమొలలు తదితర వాటికి, దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు ఈ వైద్యకేంద్రంలో మందులు ఉండాల్సి ఉంది. అయితే గతంలో ఏడాదికి నాలుగు సార్లు మందులు వచ్చినప్పటికీ సుమారు మూడేళ్ల నుంచి ఆ మందులు కూడా సక్రమంగా రాకపోవడంతో రోగులు ఈ వైద్యకేంద్రానికి సరిగా రావడం లేదు. రోగాలకు ఉపయోగపడే టానిక్‌లు, తైలాలు, లేహియాలు రాకుండా కేవలం తూర్ణాలు, భస్మాలు, పౌడర్‌లు సరఫరా చేస్తూ చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య క్రమేణా తగ్గిపోతుంది. మరోవైపు ఈ ఆయుర్వేద మందులపైన వాటి ఉపయోగాలపైన గ్రామాల్లో సరైన అవగాహన, ప్రచారం లేకపోవడంతో ఆయుర్వేదానికి ఆదరణ కరువైపోతుంది. ఇప్పటికైనా ఈ సమస్యల పరిష్కారానికి ఆయుర్వేద ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'పెన్షన్ భిక్షకాదు.. హక్కు'

కొణిజర్ల: పెన్షన్ భిక్షకాదని ఉద్యోగ హక్కు అని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రనాయకుడు గడ్డం రాజశేఖర్ అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన ఖమ్మంలో జరిగే ధర్నా పోస్టర్‌ను మంగళవారం కొణిజర్లలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా నాయకులు చెన్నకేశవరెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, టీఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షుడు తిరపయ్య, ఎస్‌టీఎఫ్ నాయకులు రాధాకృష్ణ, కోటేశ్వరరావు, పాపయ్య, సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి రెండు ఆవుల మృతి

ఏన్కూరు: మండల పరిధిలోని టీఎల్ పేట చెరువులో మంగళవారం రెండు ఆవులు పడి మృతిచెందాయి. టీఎల్‌పేటలో చల్లా నానయ్యకు చెందిన రెండు ఆవులను అదే గ్రామానికి చెందిన చింతనిప్పు శ్రీనివాసరావు అరక కట్టుకొని వ్యవసాయ పనులకు వెళ్తున్నాడు. మార్గమధ్యంలో అరకతో వెళ్తున్న ఆవులు నీటి కోసం లోపలకు దిగాయి. అక్కడే సుమారు 20అడుగుల లోతు నీటితో నిండిన పెద్ద గొయ్యి ఉంది. ప్రమాదవశాత్తూ దానిలో పడి ఆవులు మృతిచెందాయి. వీటి విలువ రూ.80వేలు ఉంటుందని అంచనా. రైతు నానయ్య లబోదిబోమంటూ రోధిస్తున్నాడు.

పత్తిపొలంలోకి దూసుకెళ్లిన కారు

ఏన్కూరు: అదుపుతప్పి ఓ కారు పత్తి పొలంలోకి దూసుకెళ్లింది. మండల పరిధిలోని ఇమామ్‌నగర్ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. జూలూరుపాడు మండలం పడమటినర్సాపురం నుంచి కారు బయలుదేరింది. ఈ సంఘటనలో కారు పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు క్షేమంగా బయటపడ్డారు.

మోదీ ఆధ్వర్యంలో సువర్ణపాలన: బీజేపీ

కొణిజర్ల: ప్రధాన నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ప్రజలకు సువర్ణపాలన అందుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు గెంటేలా విద్యాసాగర్, మేకల నాగేంద్ర తెలిపారు. మంగళవారం కొణిజర్లలో జరిగిన ఆ పార్టీ మండల కమిటి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారకంగా నిర్వహించాలని కోరారు. అర్హులైన పేదలందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బండారు నరేష్, నెల్లూరి కోటేశ్వరరావు, బండారుపల్లి అశోక్, గూడె నాగరాజు, కొల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెతో వినియోగదారుల ఇక్కట్లు

ఏన్కూరు: బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజావ్యతిరేక సంస్కరణలకు నిరసనగా దేశవ్యాప్తంగా బ్యాంకులు చేపట్టిన సమ్మెలో భాగంగా ఏన్కూరులో ఎస్‌బీఐని మంగళవారం మూసివేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం తదితర వాటిని వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు ఈ సమ్మె చేస్తున్నారు.సమ్మెతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మండలంలో బ్యాంకుల మూత

కారేపల్లి: బ్యాంకు సిబ్బంది సమ్మెతో మండలంలో మంగళవారం బ్యాంకులు మూతపడ్డాయి. కారేపల్లి, మాధారం, గాంధీనగరంలోని ఎస్‌బీఐ పనిచేయలేదు. సమ్మెతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి రూ.72వేల విరాళం

కారేపల్లి: కారేపల్లి మండల కేంద్రంలో వున్న పెద్దమ్మతల్లి ఆలయానికి మహబూబాబాద్ జిల్లా డోర్నకర్ మండలం ఉయ్యాలవాడకు చెందిన ఎన్‌ఆర్‌ఐ వాణి దంపతులు రూ.72 వేల రూపాయాలను విరాళంగా అందచేశారు. మంగళవారం ఆమె ఆలయానికి వచ్చి అమ్మవారికి అమెరికా డాలర్లతో కూడిన దండలను అమ్మవారి మెడలో అలంకరించారు. శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదివిన వాణి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. మంగళవారం ఆలయానికి వచ్చిన వాణి అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మండెపుడిరాణి, ఆలయకమిటి అధ్యకులు మండెపుడి శ్రీనివాస్‌రావు, ఆలయపూజారి ఈశ్వరశాస్త్రీ, ముక్కవెంకటేశ్వర్లు, తురుకరాంబాబు తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న ఎన్‌ఆర్‌ఐ వాణి

గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల ధర్నా, ర్యాలీ

వైరా: దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా సేవకులు (జీడీఎస్) చేపట్టిన సమ్మె ఏడోరోజుకు చేరింది. వైరా సబ్‌పోస్టాఫీసు పరిధిలోని 22 గ్రామీణ తపాలా ఉద్యోగులు ఏడురోజుల నుంచి సమ్మెలో పాల్గొంటారు. తపాలా ఉద్యోగులు మంగళవారం వైరా సబ్‌పోస్టాఫీసు ఎదుట ధర్నా, ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి బండి జయరాజు ప్రసంగిస్తూ ఖమ్‌లేష్‌చంద్ర జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలుచేయాలని, జీడీఎస్‌లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయూనియన్ జిల్లా అధ్యక్షుడు వై.పట్టాభిరామయ్య, ఉపాధ్యక్షుడు గొల్లపూడి హరినాథ్‌బాబు, నాయకులు షేక్.మహ్మద్, మల్లిఖార్జున్‌రావు, ఏ.కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శీలం వెంకటరెడ్డి, సుధాకర్, చంద్రయ్య, అబ్రహం, పెంటయ్య పాల్గొన్నారు.



తపాలాకార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

జానపద కళాకారుల ర్యాలీ

వైరా: అంతర్జాతీయ జానపద కళాకారుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కిరణ్ డ్యాన్స్ అకాడమీ, నృత్యకళాభారతి, ప్రజాగాయని బేగం ఆధ్వర్యంలో మంగళవారం వైరాలో ప్రజాకళల ర్యాలీ నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా సెక్రటరీ శ్యాంబాబు జెండా ఊపి ఈ కళాయాత్రను ప్రారంభించారు. తెలంగాణ మాండలిక జానపద కళలు వర్ధిల్లాలి అనే నినాదంతో ఈ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో గాయని షేక్.బేగం, కిరణ్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహాకుడు వేల్పుల కిరణ్, నృత్యకళాభారతి నిర్వాహాకుడు వెంకటేష్, సిద్ధార్థ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ నాగరాజు, సాస్ కంప్యూటర్ నిర్వాహాకుడు షేక్. అలీ, శాస్త్రీయ గాయని సీహెచ్.నవ్యశ్రీ, షేక్. పాషా, షేక్.షబాన, వర్షమాన పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న కళాకారులు

కళాకారులకు సన్మానం

వైరాలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం జానపద కళాకారుల దినోత్సవం సందర్భంగా కళాకారులను సన్మానించారు. కళాకారులైన మెండెం ఇసాక్‌బాబు, పూర్ణకంటి రామారావును టీఆర్‌ఎస్ వైరా పట్టణ కమిటీ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కన్నెగంటి హుస్సేన్, ఓర్సు శ్రీనివాసరావు, శనగ ప్రమోద్‌కుమార్, గుండెబోయిన ప్రశాంత్, పర్సా వెంకట్, సత్తిగౌడ్ పాల్గొన్నారు.

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కువారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాఠ్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఓ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం
19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కరరెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దార్శనికుడు, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్‌ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్‌ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఎ/ ఎంసిఎ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్స్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్నర్వేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ప్రభుత్వ ఉద్యోగులు.. వృత్తినైపుణ్యం పెంచుకోవాలి

● ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించండి ● శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ లోకేష్‌కుమార్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ లోకేష్ కుమార్

ఖమ్మం కలెక్టరేట్: ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు విధిగా వృత్తినైపుణ్యాలను పెంపొందించుకోవాలని, కంప్యూటర్ పరిజ్ఞానం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం, మర్రిచెన్నారెడ్డి మావన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు 'ఈ లెర్నింగ్ మాడిఫైడ్ మాడ్యూల్స్‌పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. శిక్షణ కార్యక్రమాన్ని క్షుణ్ణంగా అర్థంచేసుకుని, పద్ధతి ప్రకారం సైట్‌లో లాగిన్ అవ్వాలని సూచించారు. కేంద్రప్రభుత్వం.. తెలంగాణ, మహారాష్ట్ర, అస్సాం, తమిళనాడు, హర్యానా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని అధికారులకు ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో సమస్యల పరిష్కారం-నిర్ణయ సామర్థ్యం, సమయ పాలన, భావోద్వేగ మేథస్సు, వ్యక్తిగత-సంస్థాగత సమర్థత, పౌర విధేయత, ప్రవర్తన కోసం కమ్యూనికేషన్, ఒత్తిడి నివారించడం, నాయకత్వ లక్షణాల పెంపు, ప్రేరణ, కార్యాలయం పద్ధతులు, ప్రక్రియలు, ఆర్థిక, అకౌంట్ల నిర్వహణ, నియమాలు, సమాచారహక్కుచట్టం వివాదాలు-పరిష్కారాలు, టీం-బిల్డింగ్ వంటి 15 అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఆన్‌లైన్ పద్ధతిని క్షుణ్ణంగా అర్థం చేసుకుని 15 మాడ్యుల్స్‌కు సంబంధించిన విషయాలను అరవైరోజుల్లో ఆన్‌లైన్ ద్వారా పూర్తిచేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. దీనికిగానూ 28గంటల వ్యవధి మాత్రమే ఉంటుందని అన్నారు. రాష్ట్రం మొత్తం తొమ్మిది వేల మంది శిక్షణకు హాజరవుతుండగా.. ఖమ్మం జిల్లా నుంచి మూడు వందల మంది అధికారులు శిక్షణలో పాల్గొన్నట్టు చెప్పారు. ఈ శిక్షణ తరగతుల్లో శిక్షణ కలెక్టర్ జి. హన్మంతు కొడింబా, డీఆర్వో జె. శివశ్రీనివాస్, జిల్లా స్థాయి ఈ లెర్నింగ్ కమిటీ కో-ఆర్డినేటర్, జిల్లా ముఖ్యప్రణాళికాధికారి జడ్. రాందాస్, జడ్పీ సీఈవో మారుపాక నాగేశ్, ఖమ్మం ఆర్డీవో పూర్ణచంద్రంతో పాటు వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు. జిల్లా శిక్షణ కో-ఆర్డినేటర్ దుర్గాప్రసాద్, మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ శిక్షణ కో-ఆర్డినేటర్ అశోక్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.


గణేష్ ఉత్సవాలు.. శాంతియుతంగా నిర్వహించాలి

● మండపాలకు అనుమతి తప్పనిసరి ● ప్రత్యేక హెల్ప్‌లైన్: సీపీ ఇక్బాల్




సమావేశానికి హాజరైన అధికారులు, మాట్లాడుతున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం క్రైం: గణేష్ ఉత్సవాలను జిల్లాలో శాంతియుత, సుహృద్భావ వాతావరణంలో నిర్వహించాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ కోరారు. ఇందుకోసం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన గణేష్ ఉత్సవ ఏర్పాట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ ఉత్సవాల మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. బక్రీద్ పండుగ కూడా ఇదే సమయంలో రావటం వల్ల శాంతి భద్రతలను కట్టుదిట్టం చేయాలన్నారు. పోలీస్‌శాఖ తరుపున ముందస్తు చర్యలు చేపట్టడం ద్వారా ఉత్సవాలను సజావుగా నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది 3,500 విగ్రహాలు ఏర్పాటయ్యే అవకాశం ఉందన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ విషయంలో ఎస్‌హెచ్‌వోలు ఉత్సవ సమితి నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. మండపాల వద్ద రికార్డింగ్ డాన్స్‌లు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు కొనసాగకుండా నియంత్రించాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో ఈతగాళ్లు, తగిన లైటింగ్, బారికేడ్లు, ఫస్ట్‌ఎయిడ్‌తోపాటు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఏసీపీలు గణేష్, సురేష్ కుమార్, ఇస్మాయిల్, రాజేష్, శ్రీధర్ రెడ్డి, ఏఆర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐలు పాల్గొన్నారు.



రంగురంగుల సీతకోక చిలుకలు ఎంత అందంగా ఉన్నాయో కదా..! నలుపు, తెలుపు, పసుపు రంగుల్లో ఉన్న సీతాకోక చిలుకలు చూపరులను అలరించాయి. ఏన్కూరులో కనిపించిన ఈ దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' క్లిక్ మనిపించింది.

\- ఏన్కూరు

మహిళా అక్షరాస్యత పెంపునకు కృషి

● రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం ఎడ్యుకేషన్: మహిళా అక్షరాస్య త పెంపునకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్‌లో 'వైబ్రెంట్స్ ఆఫ్ కలాం' సంస్థ ఆధ్వర్యంలో 'అక్షర ఖమ్మం' కార్యక్రమం నిర్వహిస్తున్నవారు మంగళవారం మంత్రి తుమ్మలను కలిశారు. సెప్టెంబర్ 8న ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా 100 గ్రామాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్‌ను తుమ్మల ఆవిష్కరించారు. అనంతరం మహిళా చైతన్య స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని నిర్వాహకులు మంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విజయ్ కలాం, శ్రీను, సైదారావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాంకేతిక సాగుతో.. అధిక లాభాలు

ఎరువులు తగ్గిస్తే పర్యావరణాన్ని కాపాడినట్టే | రైతుశిక్షణలో 'ఆత్మ' పీడీ విజయనిర్మల



పత్తిమొక్క కాండానికి మందుపూస్తున్న అధికారులు

రఘునాథపాలెం: రైతులు ఎప్పటిక ప్పుడు కాలానికి అనుగుణంగా సాంకేతికత తోకూడిన వ్యవసాయాన్ని చేపట్టటం ద్వారానే అధికలాభాలు సాధిస్తారని 'ఆత్మ' పీడీ విజయ నిర్మల, చైర్మన్ మెంటెం రామారావు అన్నారు. 'ఆత్మ' ఆధ్వర్యంలో మండలంలోని చింతగుర్తిలో మంగళవారం రైతులకు శిక్షణ నిర్వహించారు. పత్తిలో కాండం తొలిచేపురుగుకు స్పాంజితోకూడిన కర్రలకు పురుగులమందురాసి కాండానికి పూయాలని అధికారులు రైతులకు వివరించారు. వాటిని ఎలా ఉపయోగించాలో చూపించారు. అనంతరం రైతులకు కర్రలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు తక్కువపెట్టుబడితో అధికలాభాలువచ్చేలా అధికారుల సూచన లతో సాగుచేపట్టాలన్నారు. ప్రస్తుతం ఎన్నోరకాల యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఉపయో గించుకోవాలని సూచించారు. గులాబిరంగుపురుగుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వాటి నివారణకు మందులు ముఖ్యంకాదని.. డిసెంబరులో పంటను తొలగిస్తే సరిపోతుందన్నారు. పురుగులమందు, ఎరువులను తగ్గిస్తే పర్యావరణాన్ని కాపాడినట్టేనని రైతులకు వివరించారు. పంటమార్పిడిచేయాలని సూచించారు. రైతులకు అధికారులు అందుబాటులో ఉంటారని.. వారి సలహాలు, సూచనలుపాటించి సాగులో మెలకువలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు, ఎంపీటీసీ మాళోత్ రాంబాబు, ఆత్మ డైరెక్టర్‌లు సక్రునా యక్, దేవేందర్, ఏవో భాస్కర్, ఏఈవోలు కుమార్‌రాజా, సుబ్బారావు, ప్రీతి, కుర్రా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



జానపదం.. జనపదం

● పల్లె సంస్కృతికి దర్పణం ● మట్టి మనుషుల కళాతృష్ణకు సజీవ సాక్ష్యం



పాటలు పాడుతున్న కళాకారులు



జానపద నృత్యాలు చేస్తున్న కళాకారులు

ఇల్లెందు: 'టపటప.... టపటప.... చెమటబొట్టు తాళాలైపడుతుంటే... కరిగిన కండరాల నరాలే స్వరాలు కడుతుంటే... పాట పనితోపాటే పుట్టింది... పనీ పాటతోనే జతకట్టింది... ఆగడాల ఆగడీల దిన గండపు ఏలుబడిలో మెడలువంచి దొరమేన పదిలంగా మోయువేల.. పదపద బిరబిర అపాదమస్తకం చలిస్తూ అహోం ఒహోం అను ఆయాసమే అయినదిరా... జానపదం' అన్నాడు ఒక ప్రజాకవి. మంగళవారం జానపద వారోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా ప్రత్యేక కథనం.

జానపద కళల లోగిలి...

జానపద కళల లోగిలి ఉమ్మడి ఖమ్మం జిల్లా. సబ్బండ వర్గాల ప్రజలు అపాదమస్తకం స్పందించే శక్తి కలిగిన జానపదాలకు నేటికీ జై కొడతారు. ఉత్సాహం ఉరకలు వేసే శక్తి కలిగిన జానపదాలకు ఈ ప్రాంతం ప్రతీకగా నిలిచింది. యాస, భాషలు కలబోసిన జానపదాలు నేటికీ సజీవంగా ఉన్నాయి. పాశ్చాత్య నాగరికత, సంగీత వాయిద్యాల హోరులో డీజే డిస్కోల మత్తెకించే, మైమరిపించే పాటలను సైతం ఎదుర్కొంటూ జానపదాలు నేటికీ అలరారుతున్నాయి. ప్రత్యేకించి తెలంగాణ ఉద్యమ సమయంలో శక్తివంతమైన ఆయుధాలుగా రూపుదాల్చయనడంలో అతిశయోక్తి లేదు.

ఇరు జిల్లాల్లో గిరి ప్రాంతాలు అధికం..

●ఇరు జిల్లాలో పల్లెలు, గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్నాయి. కాకతీయుల కాలంలో విశేష ప్రాచుర్యం పొంది ప్రధానంగా పురుషులతో యుద్ధ నెపుణ్యాల ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న పేరిణి శివ తాండవం రూపకం విశేష ఆదరణ పొందుతోంది.

●గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజానీకం ప్రదర్శించే రేలారె రేలా నృత్యాలు, ఆదివాసీ నృత్యాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. దీపావళి తరుణంలో రాజ్‌గోండులు గుస్సాడి దండారి నృత్యాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

●జంబు పురాణం ద్వారా వెలుగులోకి వచ్చిన చిందు భాగోతాలు, నాటకాలు దళితుల ఆదరణ పొందుతున్నాయి. ప్రధానంగా బుర్ర కథలకు విశేష ఆదరణ లభించింది. స్వాతంత్రోద్యమం కాలం నుంచి నేటి వరకు సమకాలీన సమస్యలను ప్రతిబింబించే ఇతి వృత్తాలతో కేవలం కథకుడు, ఇరువురు వంతలతో కూడిన ముగ్గురు కళాకారులు ప్రదర్శించే బుర్ర కథలు ప్రాచుర్యం పొందుతున్నాయి.

●యాదవులు, కురుమ గొల్లలు ఆరాధించే ఒగ్గు కథలు సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ దేవతలైన మల్లన్న, బీరప్ప, ఎల్లమ్మ దేవతల కొలుపులు ఇతివృత్తాలుగా ఒగ్గు కథలు ఆదరణ పొందుతున్నాయి. అదే విధంగా గౌడ సామాజిక వర్గంలో చైతన్యాన్ని పెంపొందించేందుకు జెట్టిలు ప్రత్యేక జానపద కళారూపాలు ప్రదర్శిస్తుంటారు. మతపరమైన పద్యాలు, కథలు, సంగీత వాయిద్యాలతో హరికథ కలాపాలు సైతం ఆదరణ పొందుతున్నాయి.

పుడితొక్కటి.... సత్తె రెండు

రాజిగో ఒరే రాజిగో... ఎత్తుర తెలంగాణ జెండా రాజిగో ఒరే రాజిగో..

తెలంగాణ పల్లెల్లో పొద్దే పొడిసెరో.. నగాదారిలో, పోరు నడిసెరో తెలంగాణలో....

ఆపొద్దు ఎవరంటే జయశంకరుడే నగాదారిలో... జనభాంధవుడే తెలంగాణలో........

కొట్టుర కొట్టు డప్పుల మీద నిప్పుల దండోరా..తెలంగాణ సిన్నోడా... నీ ఆటపాటకు పల్లె సీమలు ఊగిసలాడాలా... ఉద్యమం ఉధృతమయ్యేలా... కత్తిని మించిన కంఠాన్ని ఎత్తి పాడర ఇయ్యాలా.... వీరుల త్యాగాలా.... అంటూ తెలంగాణ పోరులో జానపద కళాకారుల ఆటపాటలు ఉగ్రూతలూగించడం మనందరికీ తెలిసిందే.

రాష్ట్రసాధనలో కీలక పాత్ర

రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జానపద కళారూపాలను, కళాకారులకు తెలంగాణలో ఆదరణ లభిస్తోంది. ఉద్యమాలకు ఊపిరి పోసిన కళాకారులను ఆదరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించింది. విద్యార్హతలు లేనప్పటికీ తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొనడం, ఏదైనా కళారూపాలను ప్రదర్శించిన 550 మంది కళాకారులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించింది. ప్రతీఏటా రూ. 18కోట్లు వేతనాలుగా చెల్లిస్తోంది. తెలంగాణ సాంస్కృతిక సారథి పేరిట ప్రత్యేక సాంస్కృతిక జానపద కళారూపాల పరిరక్షణ వేదికను ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 157 కోట్లు కేటాయించడం విశేషం.



ప్రభుత్వం ప్రోత్సహించాలి

పమ్మి రవి, జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు

జానపద కళలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ కళలు రోజురోజుకు ఆదరణ కోల్పోతున్నాయి. గ్రామీణ కళలైన జానపద కళలను ప్రోత్సహించడం మంచిది. గ్రామీణ సంస్కృతిని బతికించినవారవుతారు.



పల్లె జీవనానికి ప్రతిరూపం

నంద్యాల నాగేశ్వరరావు

జానపద కళలు పల్లె జీవనానికి ప్రతిరూపాలు. పల్లె సంస్కృతి సాంప్రదాయాలను జానపదంతోనే ఎక్కువగా ప్రసిద్ధి చెందాయి. ప్రభుత్వాలు జానపద కళాకారుల్ని ప్రోత్సహించాలి. కళాకారులను గుర్తించి ప్రచుర్యంలోకి తేవాలి.


సంసారాల్లో సెల్‌చిచ్చు!

● బంధువులకు ఇచ్చారో అంతే సంగతులు

● విచ్ఛిన్నమవుతున్న కుటుంబాలు

● మిస్సింగ్, కిడ్నాప్ కేసుల్లో నిందితులయ్యే ప్రమాదం

● జాగ్రత్తగా ఉండాలంటున్న పోలీసులు



తెలిసిన వ్యక్తులకు.... స్నేహం కొద్దో... చుట్టరికానికనో మీ సెల్‌ఫోన్‌లు మాట్లాడేందుకు ఇచ్చారో... తరువాత జరిగే పరిణామాలకు బాధ్యులు కాకతప్పదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల జరిగిన సంఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

- కొత్తగూడెం క్రైం

సెల్ చిచ్చు రేపింది..

ఒక యువతి, పెళ్లయిన వ్యక్తితో మే 18వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తమ కూతురు కనిపించకుండా పోయిందని ఆ యువతి తల్లి చుంచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన భర్త కనిపించకుండా పోయాడని అతడి భార్య వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మూడు నెలలుగా ఈ ఇద్దరు కనిపించకుండా పోయేసరికి పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణించారు. ఈ క్రమంలోనే ప్రతీ నెలా నిర్వహించే మిస్సింగ్ కేసుల రివ్యూ సమావేశాల్లో ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి వచ్చింది.

ఫోన్ ట్రాప్ చేస్తే...

పోలీసులు మిస్సింగ్ అయిన యువకుడి సెల్‌ఫోన్‌ను ట్రాప్ చేశారు. ఆ యువకుడు వెళ్లే సమయంలో తన వెంట వెళ్లిన మరో యువతితో మే 17వ తేదీన సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు సంభాషించినట్టు తేలింది. ఆచూకీ లేకుండా పోయిన ఆ యువకుడు వెళ్లే సమయంలో యువతితో మాట్లాడిన ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలిగారు. యువతి పెద్దమ్మ (అమ్మ వాళ్ల అక్క) ఇంటికి చుట్టరికంగా వచ్చి తరచూ ఆ ఇంట్లో ఉండే వదిన సెల్‌ఫోన్‌తో తన ప్రేమికుడితో మాట్లాడేది. పెద్ద ఖరీదైన సెల్ కాకపోవడంతో వాళ్లు ఎవరితో మాట్లాడుతున్నారో.... పెద్దగా పట్టించుకోలేదు. ఆ యువతి వెళ్లే సమయంలో మాట్లాడిన ఫోన్ నెంబర్ ఆధారంగా నెంబర్ కనుక్కున్న పోలీసులు యువతి, వ్యక్తితో వెళ్లే సమయంలో మీ ఫోన్ నుంచే గంటల తరబడి మాట్లాడారని వారిరువురి ఆచూకీ చెప్పాలని హుకుం జారీ చేశారు. లేనిపక్షంలో వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సదరు వ్యక్తి చివరిసారిగా ఎక్కువసార్లు మాట్లాడిన నెంబర్ వారిదేనంటూ ట్రాపింగ్ ద్వారా సంపాదించిన ఫోన్ లిస్టును వారి ముందు ఉంచారు. చెల్లి కూతురు కదా అని ఇంటికి రానిచ్చినందుకు తనను, తన కొడుకును, కోడలిని ఆ యువతి ఇలా పోలీస్‌స్టేషన్ పాలు చేస్తుందని వారి కలలో కూడా ఊహించి ఉండరు.

అపరిచిత ఫోన్‌కాల్‌తో..

రమేష్ (పేరు మార్చాం) ఒక కారు డ్రైవర్. తాను కారు డ్రైవింగ్ చేసే క్రమంలో సుదూర ప్రాంతాలకు వెళ్లేవాడు. ఈ సమయంలో ఒక యువకుడిని సొంత తమ్ముడిలా భావించి ఇంటికి రానిచ్చాడు. ఇదే అదనుగా భావించిన ఆ యువకుడు రమేష్ భార్య ఫోన్ నెంబర్ సంపాదించాడు. దీంతో రమేష్ లేని సమయంలో ఆమెతో తరచూ పరిచిత వ్యక్తిలా మాట్లాడే వాడు. అనుమానం వచ్చిన రమేష్ తీరా కూపీ లాగారు. తీరా వారి ఇంట్లో భారీ ఎత్తున చోరీ జరిగింది. ఇంట్లో ఉండే బంగారం కొత్తగా ఏర్పడిన పరిచయస్థుడికే రమేష్ భార్య ఇచ్చేసింది. ఇంట్లో ఉన్న బంగారం కనిపించకుండా పోయే సరికి రమేష్ వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ కేసులో రమేష్ భార్య, నమ్మకంగా ఇంటికి తీసుకువచ్చిన వ్యక్తే దొంగలని తేలింది. ఇరువురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఒక నమ్మకం... ఒక కొత్త స్నేహం పండంటి కాపురాన్ని చీల్చింది. రమేష్ తన భార్యను పుట్టింట్లో వదిలివేయగా, స్నేహానికి ద్రోహం చేసిన వ్యక్తి ఊచలు లెక్కిస్తున్నాడు. రమేష్ ఇద్దరు పిల్లలు తల్లి ప్రేమకు దూరంగా ఉంటున్నారు.

ఇలాంటివి మరెన్నో....

స్నేహం పేరుతో స్నేహితులకి ఫోన్ నెంబర్, ఫోన్ మాట్లాడించడాలు చేయడం వల్ల వారు ఏ వ్యక్తికి...ఎందుకు ఫోన్ చేస్తున్నారో... తెలియక.. కొన్ని అసభ్య సందేశాలు, చిత్రాలు పంపిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఇలా జరిగినపుడు తమకు తెలియదని ఎంత వారించినా ఇది చట్టవ్యతిరేకం కాబట్టి పోలీసులు ఈ విషయంలో ప్రత్యక్షంగా వాడిన ఫోన్ నెంబర్ నుంచి వచ్చిన మేసేజ్ ఆధారంగా కేసులు కూడా నమోదు చేశారు.

పెడదారులు..

కొందరు ఆకతాయిలు తమ వద్ద ఉన్న సెల్‌ఫోన్‌లతో కాకుండా.... వేరొకరి సెల్‌ఫోన్లతో కొత్త స్నేహాలను పరిచయం చేసుకోవాలని... వారి నెంబర్ సంపాదించి...ఆపై అదే ఫోన్‌తో సంభాషాణలు సాగిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇది తెలియని కొందరు తాము స్నేహం కోసం ఏదో చేస్తున్నామనే తలంపుతో ఉంటున్నారు.

చివరి సందేశాలకు కూడా....

కొందరు జీవితంపై విరక్తితోనో... ఇంట్లో నుంచి వెళ్లి పోయే సందర్భంలోనో... చివరిసారిగా వారు మాట్లాడిన ఫోన్ నెంబర్‌లు కూడా తల మీద కుంపటిలా మారుతున్నాయి. ప్రేమ విఫలమయ్యో... ఇంట్లో నుంచి వెళ్లి పోయే సందర్భంలో వారు చివరి సారిగా మాట్లాడిన మాటలు ఫోన్ ట్రాకింగ్‌లో తెలియడంతో కొన్ని సందర్భాల్లో ఫోన్ రిసీవ్ చేసుకున్న వ్యక్తులు సైతం ఇబ్బందులు పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

ప్రేమ పెళ్లిళ్లకు దారి తీసే వ్యవహారాలు..

కొందరు యువతి, యువకులు ప్రేమించుకోవడాలు... ఈవిషయం ఇంట్లో వారికి తెలియడం... అనంతరం వారిని ఇంటి వద్దే ఉంచడంతో... అవకాశం కోసం ఎదురు చూస్తూ.... ఉన్న వీరు సైతం బతిమాలో.. బామాలో... ఫోన్ తీసుకుని మాట్లాడి... తరువాత ఎంచాక్కా చెక్కేసినా సందర్భాలు కూడా లేకపోలేదు. మొహమాటాలకు వెళ్లి ఫోన్ మాట్లాడిస్తే... జరిగే పరిణామాలు ఎంత తీవ్రంగా ఉంటాయో.... ఏదైనా ఒక సంఘటనలో బాధ్యులైతే తప్ప తెలియని పరిస్థితి.



ఆర్చరీ అకాడమీకి.. గ్రీన్ సిగ్నల్

● స్థలాలు పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు

● త్వరలో తాత్కాలిక శిక్షణ కేంద్రం ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం) జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటు కాబోతోంది..! ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు స్థలాలను పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటు చేయాలని పలువురు క్రీడాకారులు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి దృష్టికి తీసుకెళ్లడంతో.. ఖమ్మంలో అకాడమీ ఏర్పాటు చేయాలని కేంద్ర క్రీడల సంక్షేమ శాఖ మంత్రికి, జాతీయ స్పోర్ట్స్ అథారిటీ అధికారుల దృష్టికి రేణుకాచౌదరి తీసుకెళ్లారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అటు ఏజన్సీ ప్రాంతం, ఇటు మైదాన ప్రాంతం కలిసి ఉండటంతోపాటు ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటు చేయడం ద్వారా సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాల క్రీడాకారులకు కూడా మెరుగైన శిక్షణ కల్పించే అవకాశం ఉంది. ఈ విషయాన్ని కేంద్ర క్రీడల మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ శ్రీలత, ఆర్చరీ హైదరాబాద్ సాయ్(స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) అకాడమీ కోచ్ ప్రణీత తదితరులు ఖమ్మం వచ్చి స్థానిక డీవైఎస్‌వో పరంధామిరెడ్డిని కలిశారు. ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటుకు అవసరమైన స్థలాలను డీవైఎస్‌వో సూచించారు. సీక్వెల్ పక్కన ఉన్న ఖాళీస్థలంతోపాటు, కేంద్రీయ విద్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని ఆయన సూచించారు. అలాగే తాత్కాలికంగా ఆర్చరీ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు సర్దార్ పటేల్ స్టేడియంలోని మైదానంలో కొంత స్థలాన్ని, అలాగే స్టేడియానికి ఎదురుగా రేణుకాచౌదరీ క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న ఎన్నెస్పీ ఖాళీ స్థలాన్ని కూడా పరిశీలించారు. ఇందుకు అనువైన స్థలాన్ని గుర్తించి అకాడమీ ఏర్పాటు చేయడం జరుగుతుందని 'సాయ్' అకాడమీ అధికారులు వెల్లడించారు.



సీక్వెల్ వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేతోపాటు సాయ్ అధికారులు

కలెక్టర్, ఎమ్మెల్యేతో సమావేశం...

సాయ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీలత, కోచ్ ప్రణీత, కలెక్టర్ లోకేష్‌కుమార్, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ముందుగా డీవైఎస్‌వో కార్యాలయంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసి చర్చించారు. క్రీడాకారులకు కావాల్సిన వసతి సౌకర్యాన్ని తాత్కాలికంగా సర్దార్ పటేల్ స్టేడియంలోని అకాడమీలో ఏర్పాటు చేస్తామని, ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సీక్వెల్ వద్ద ఉందని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, కార్పొరేషన్ వైస్‌చైర్మన్ మురళీ, కార్పొరేటర్లు, ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సారంగపాణి, పుట్టా శంకరయ్య తదితరులు కలిసి సీక్వెల్ పక్కనున్న ఖాళీస్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తే అన్ని విధాలా సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. అనంతరం సాయ్ అధికారులు రేణుకాచౌదరి కార్యాలయం పక్కన ఉన్న రెండెకరాల ఎన్నెస్పీ ఖాళీస్థలాన్ని పరిశీలించారు. ఆర్చరీ కేంద్రం ఏర్పాటుకు వసతులను కూడా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ లోకేస్‌కుమార్‌ను కలిసి ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటుకు అవసరమైన స్థలం తదితర విషయాలపై చర్చించారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని జిల్లా యువజన, క్రీడా అభివృద్ధి అధికారి పరంధామిరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కేంద్రీయ విద్యాలయం పక్కన ఉన్న స్థలాల గురించి జిల్లా యువజన క్రీడాధికారులతో చర్చించారు.



రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయం పక్కన ఎన్నెస్పీ స్థలాన్ని పరిశీలిస్తున్న సాయ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీలత, కోచ్ ప్రణీత

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యే



ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. సీక్వెల్ వద్ద రెండెకరాల స్థలాన్ని కేటాయిస్తాం. తాత్కాలిక వసతులకు చర్యలు తీసుకుంటాం. ఖమ్మంలో ఈ అకాడమీ ఏర్పాటుకు రెండేళ్లుగా కృషి చేస్తున్నాం.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం..

శ్రీలత, సాయ్ డిప్యూటీ డైరెక్టర్

ఖమ్మంలో అకాడమీ ఏర్పాటుకు సంబంధించి కేంద్రం నుంచి మాకు ఆదేశాలు వచ్చాయి. ఇందుకు అవసరమైన స్థలాన్ని పరిశలించి ప్రతిపాదనలు పంపిస్తున్నాం. 50 మంది క్రీడాకారులకు ఉచిత వసతితో, పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం. తాత్కాలికంగా శిక్షణ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటుచేసి, పూర్తిస్థాయి భవనాలు నిర్మించనున్నాం. 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉంటుంది.

జిల్లా ఆర్చరీ అసోసియేషన్ హర్షం..

ఖమ్మంలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటు చేస్తుండడంపట్ల జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సారంగపాణి, పుట్టా శంకరయ్య హర్షం వ్యక్తంచేశారు. ఈ అకాడమీ జిల్లాలోని క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

తడపడం.. ఆరబెట్టడం..

● వరి సాగునీటి యజమాన్యంలో కొత్తపద్ధతి

● డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు



ఖమ్మం వ్యవసాయం: వరి పంటకు నీటిని వినియోగం ఎక్కువ. దీనివల్ల భూగర్భజలాలు అడుగంటడమేగాక, ఉత్పత్తిలోనూ వ్యత్యాసం కనబడుతుందని డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. వరిలో నీటి వినియోగంపై ఆయన పలు సూచనలు చేశారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

సాధారణంగా నాటువేసిన దశ నుంచి చిరు పొట్ట దశ వరకు రెండు సెం.మీ నీరు మాత్రమే పొలంలో నిల్వ ఉంచాలి. కానీ.. చాలామంది రైతు సోదరులు దాదాపు ఐదు సెం.మీ వరకు పంట పక్వానికి వచ్చే వరకు విరివిగా వినియోగించడం వల్ల నీటివృథా మాత్రమేగాక, చీడపీడల ఉధృతి కూడా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి అంతర్జాతీయ వరి పరిశోధనా స్థానం పిలిప్పైన్స్ వారు వరిలో సాగునీటి యాజమాన్యంలో తడపడం, ఆరబెటడం అనే పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ విధానం తెలంగాణ రాష్ట్రంలో మొదటగా 150 ఎకరాలతో క్షేత్రస్థాయి ప్రయోగం చేపట్టారు. ఖమ్మం జిల్లాలో ఈ పద్ధతిని పరిశీలించేందుకు నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో 15 మంది రైతుల పొలాల్లో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పద్ధతిలో వరి పొలంలోని నీరు ఉపరితలం నుంచి 5 సెం.మీ లోతుకు పడిపోయిన తర్వాత నీటిని పెట్టడం, దాంతోపాటు ఒక ఎకరాకు 2 సెం.మీ నీరు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది? ఎన్ని లీటర్లు అవసరమవుతుందో లెక్కిస్తాం. ఈ విధంగా.. పంటకాలం పూర్తయ్యే వరకు ఎంత నీటిని ఉపయోగించాం..? దిగుబడి ఎంత..? అనేది లెక్కించడం జరుగుతుంది.

తడపడం.. ఆరబెట్టడం

ఈ పద్ధతిలో వరి పొలంలోని నీటిమట్టాన్ని కేసింగ్ పైపునకు 30 సెం.మీ సగభాగం వరకు, ఐదు సెంటీమీటర్లకు ఒక రంధ్రాన్ని చుట్టూ చేసి, ఆ రంధ్రాలున్నంతవరకు పైపును భూమిలో పాతి పెడతారు. వరి పొలంలోని నీటిమట్టం తగ్గుతున్నప్పుడు కేసింగ్ పైపులోని నీటిమట్టం కూడా తగ్గుతుంది. ఈ పద్ధతిలో ఎన్ని రోజులకు నీరు పెడుతున్నామో, ఎంత సమయంలో పొలం తడుస్తుందో లెక్కించడం జరుగుతుంది. రైతులు పొలంలోని నీటిమట్టం 5సెం.మీ తగ్గినప్పుడు నీటిని పెడుతుంటారు. ఒక రకంగా దీన్ని తడపడం, ఆరబెట్టడం అంటారు. ఈ పద్ధతి ద్వారా నీటి వినియోగం సమర్థవంతంగా జరగడమేగాక, భూగర్భ జలాలు పడిపోకుండా కాపాడుకోవడం సాధ్యమవుతుంది.

30 నుంచి మండలస్థాయి క్రీడాపోటీలు

రఘునాథపాలెం: మండలస్థాయి క్రీడాపోటీలు ఈనెల 30నుంచి నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు మండల పాఠశాలల క్రీడల కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. అండర్ -14, -17 బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. 30న బాలికలకు, 31న బాలురకు పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనేవారు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులు తీసుకొని రావాలన్నారు.

టీఆర్‌ఎస్‌వీ బలమైన శక్తిగా ఎదగాలి

టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బేగ్

టౌన్: జిల్లాలో టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం (టీఆర్‌ఎస్‌వీ) బలమైన శక్తిగా ఎదగాలని టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఐడీసీచైర్మన్ ఎస్‌బీబేగ్ అన్నారు. మంగళవారం జిల్లా టీఆర్‌ఎస్ కార్యాలయంలో టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బేగ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకొన్ని తెలంగాణ బంగారుతెలంగాణ దిశగా ప్రయాణిస్తోందని, విద్యార్థి మొదలు అన్నిరంగాల వారిరని ప్రభుత్వం ముందుండి నడిపిస్తోందన్నారు. అందులో భాగంగానే టీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున సభ్యత్వాలను చేర్పించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. త్వరలోనే టీఆర్ఎస్‌వీ నియోజకవర్గాల కమిటీలు ఏర్పాటవుతాయని తెలిపారు. టీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్లు షేక్ బాజీబాబా, బోజెడ్ల దిలీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పోట్లనాగేశ్వరరావు, నాయకులు మందడపు తిరుమలరావు, బి.కిరణ్, నరేంద్ర, గణేష్‌రెడ్డి, శివ, పవన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ జిల్లాఅధ్యక్షుడు ఎస్‌బీ బేగ్

గణపతి నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

● ఏసీపీ పీవీ గణేష్

క్రైం: నగరంలో గణపతి నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలని ఏసీపీ గణేష్ సూచించారు.. మంగళవారం నగరంలోని స్వర్ణ భారతి కల్యాణ మండపంలో నిర్వహించిన గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 25 నుంచి మొదలయ్యే ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు కోసం అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద నిర్వాహకులు ప్రతిరోజు ఒకరు చొప్పున ఉండాలన్నారు. ఊరేగింపుల్లో మద్యం సేవించి అల్లరిచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉత్సవ సమితినాయకులు అశోక్‌లాహోటి , సీఐలు రహమాన్, వెంకన్న బాబు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమాఖ్య జిల్లా కమిటీ ఎన్నిక




అధ్యక్ష కార్యదర్శులు వీరన్న, రామ్మూర్తి

మయూరిసెంటర్: గిరిజన సమాఖ్య జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బోడ వీరన్న, అజ్మీర రామ్మూర్తి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన గిరిజన తెలంగాణ సమాఖ్య జిల్లా మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు మంగళవారం తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులతోపాటు 45మందితో కమిటీని ఎన్నుకొన్నట్టు తెలిపారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించనున్న చలో హైదరాబాద్ పోస్టర్‌ను మంగళవారం నగరంలోని డీఈవో కార్యాలయంలో టీఎన్‌జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జీఎస్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులంతా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ అసోసియేషన్ గౌరవ సలహాదారుడు సాజీద్‌ఖాన్, డీఈవో కార్యాలయ సిబ్బంది స్వర్ణలత, ఏపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రతీ రోజు కార్మికుల సంతకం తీసుకోవాలి

మేయర్ పాపాలాల్ ● పారిశుధ్య నిర్వహణపై సమీక్ష

కార్పొరేషన్: నగరంలో ప్రతీ డివిజన్‌కు పారిశుధ్య కార్మికులను, ట్రాక్టర్లు, నూతన యంత్రాలను కేటాయించామని, అయినా ఆయా డివిజన్ల పరిధిలో కార్మికులు గైర్హాజరవుతున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, జవాన్లు ప్రతీరోజు కార్మికుల హాజరు రిజిస్టర్‌లో వారి సంతకం తీసుకోవాలని మేయర్ పాపాలాల్ సూచించారు. నగరంలో పారిశుధ్యనిర్వాహణపై మేయర్ డాక్టర్ పాపాలాల్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడారు. అనంతరం 124మంది పర్మినెంట్ కార్మికుల వివరాలు పరిశీలించారు. ప్రతీ రోజు తనిఖీలు నిర్వహిస్తానని, విధి నిర్వాహణలో అశ్రద్ధ చేసిన వారిపై చర్యలుతప్పవని హెచ్చరించారు. సమావేశంలో డీఈ స్వరూపరాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా, శంకర్, హెల్త్ అసిస్టెంట్‌లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పీఎస్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు

బైపాస్‌రోడ్: పొంగులేటి స్వరాజ్యం-రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగరంలోని ఆరో డివిజన్‌లో గుంతలు పడిన రోడ్లకు మంగళవారం మరమ్మతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను స్థానిక కార్పొరేటర్ హనుమాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో చెత్త పేరుకు పోవడంతోపాటు చెట్లు పెరగడంతో దోమలు వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని, ఎంపీ క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకరరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారని అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం పనులు నిర్వహించారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీడివిజన్‌అధ్యక్షుడు డి.తిరుపతిరావు, కార్యదర్శి తిప్పట్లు నర్సింహారావు, నాగరాజు, కోటేశ్వరరావు, ప్రతాప్ పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రం అందజేత

బైపాస్‌రోడ్: నగరంలోని ఖానాపురానికి చెందిన నరేష్ కుమార్తెకు శారీరక ఎదుగుదలలోపించడంతో వారు ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆశ్రయించారు. దీంతో ఎంపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు చేశారు. దీంతో చిన్నారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 5లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు నగదు మంజూరు పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బదుల్లో ఉన్న నరేష్ తన కుమార్తెను కాపాడాలని వేడుకున్నారని, దీంతో సీఎం సహాయనిధికి లేఖరాసి తానే స్వయంగా అధికారులకు అందించానని తెలిపారు.



అందజేస్తున్న ఎంపీ పొంగులేటి

కార్మిక నేతపై కేసు నమోదు

క్రైం: విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కార్మిక నేతపై ఐసీడీఎస్ అధికారులు టుటౌన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేశారు. లెనిన్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఐసీడీఎస్ సమావేశం నిర్వహిస్తుండగా సీఐటీయూ కార్మిక నేత విష్ణువర్ధన్ అనుమతి లేకుండా లోనికి ప్రవేశించి తమ విధులకు ఆటంకం కలిగించారని ఐసీడీఎస్ సీడీపీవో కవిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టుటౌన్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

● ఎస్ఐ తుమ్మ గోపి

రఘునాథపాలెం: వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో జరుపుకునే నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘనటలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ తుమ్మా గోపి సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న ఎస్ఐ తుమ్మా గోపి

సినిమాలు

● ఆదిత్య	అన్నాబెల్లి
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ
● నర్తకి	లై
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	గౌతమ్‌నందా
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

ఆంధ్రజ్యోతి
5 బుధవారం
ఖమ్మం టౌన్
23 ఆగస్టు 2017

మట్టి విగ్రహాల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సాంస్కృతికం: నగరంలో ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాల విక్రయ కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి విగ్రహాలను వాడాలని పేర్కొన్నారు. అర అడుగు నుంచి నాలుగు అడుగుల ఎత్తు గల విగ్రహాలు ఇక్కడ విక్రయిస్తుంటారన్నారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు.







మయూరి బ్రిడ్జిపై గుంతలు



ఎన్టీఆర్ సర్కిల్‌లో కంకర తేలిన రోడ్డు



జడ్పీ నుంచి బోనకల్ వెళ్లే రోడ్డుపై వర్షపునీరు







జడ్పీ నుంచి బోనకల్ రోడ్డుపై గుంతలు

నరకయాతన..!

అధ్వానంగా నగరంలోని రహదారులు ● చిన్న వర్షానికే అన్నీ గుంతలు ● ఇబ్బందుల్లో వాహనదారులు

మయూరి సెంటర్/చర్చికాంపౌండ్: నగరంలోని రహదారులు వాహనదారులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ఎక్కడ చూసినా గుంతలే పడి ఉన్నాయి. బస్టాండ్ ఎదురుగా, మయూరిసెంటర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ సర్కిల్, జడ్పీ నుంచి బోనకల్ వెళ్లే దారిలో మొత్తం గుంతలు పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులపై పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి వాహనాల వల్ల గుంతలు పడ్డాయి. ఆ తర్వాత ఆ గుంతల్లో కంకర తేలి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క విపరీతమైన దుమ్ము లేస్తూ ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గుంతల్లో వాహనాలు నడపడం వల్ల వెన్నుముక సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు కూడా మరమ్మతులకు గురవుతున్నాయని అంటున్నారు. రోడ్డుకి ఇరువైపులా పైపులైన్ల మరమ్మతుల కోసం తవ్వినగుంతలు అసంపూర్తిగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ రోడ్లని అభివృద్ధి చేయాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం

● కలెక్టర్ లోకేష్‌కుమార్

ఎడ్యుకేషన్: గణేష్ నవరాత్రుల్లో మట్టి విగ్రహాలనే వాడాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ అన్నారు. నగరంలోని రెజొనెన్సు విద్యార్థుల సారధ్యంలో నడుస్తున్న స్వచ్ఛంద సంస్థ 'రైస్' ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను మంగళవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టివిగ్రహాలను వాడండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అనే నినాదంతో కరపత్రలు ముద్రించడం అభినందనీయమన్నారు. 50వేల కరపత్రాలు ముద్రించి పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు నడుంకట్టారని రెజొనెన్సు కళాశాల డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్రకుమార్ తెలిపారు. గత పదేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టుతెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె.శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్ కేఎం దాస్ తదితరులు పాల్గొన్నారు



కరపత్రం ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మంత్రి తుమ్మలను కలిసిన టీఆర్ఎస్ మండల నాయకులు

చింతకాని: మంత్రి తుమ్మల నాగేశ్వరావును స్థానిక టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల ఆధ్వర్యంలో ఆపార్టీ మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. మండలంలోని 20 గ్రామాలకు చెందిన గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు ఎనిమిది వాహనాలలో హైదరాబాద్ వెళ్లి కలిశారు. ఈసందర్భంగా తుమ్మల అరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండలం నుంచి ఒక్కసారిగా భారీస్థాయిలో నాయకులు వెళ్లడంతో ఆయన సంతోషం వ్యక్తం చేసినట్టు పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య తెలిపారు.



మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు

విద్య ప్రైవేటీకరణ, వ్యాపారానికి వ్యతిరేకంగా పోరాడాలి

● సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్

అర్బన్: విద్యార్థులు అధ్యయనం, పోరాటం అలవర్చుకోవాలని, విద్య ప్రైవేటీకరణ, వ్యాపార ధోరణులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర నేత పోతినేని సుదర్శన్ అన్నారు. మంగళవారం నగరంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకుంటూనే లౌకిక భావాలు అలవర్చుకోవాలన్నారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకు వస్తోందన్నారు. తినే ఆహార వస్తువులపై ఆంక్షలు విదిస్తూ ఆధిపత్యం చెలాయిస్తోందన్నారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ , గుజరాత్ రాష్ట్రాల్లో పాఠ్య పుస్తకాల్లోని స్థానిక చరిత్రను సైతం మార్చి కొత్త పాఠ్యాంశాలు చేరుస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విస్తృతం చేసే చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. విద్యను సైతం ప్రైవేటీకరించే దిశగా ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, తాళ్ల నాగరాజు, అశోక్, భవాని పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోతినేని

డిపో ఎదుట నిరాహార దీక్ష

సాంస్కృతికం: కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని బస్ డిపో ఎదుట మంగళవారం సామూహిక నిరాహార దీక్షలు జరిపారు. గుర్తింపు సంఘం వైఫల్యం వల్లనే కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్లైమెంట్, నర్సింహారావు ఆరోపించారు. ఈ నెల 24న జరిగే ఛలోఆర్ఎం కార్యాలయం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దీక్షల్లో పలువురు కార్మికులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు వీ. రెడ్డి, అప్పారావు, రమేష్, శ్యాంసుందర్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా కొత్వాల్ వెంకటరామిరెడ్డి జయంతి

చర్చికాంపౌండ్: తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య (టీజేఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాజబహద్దూర్ కొత్వాల్ వెంకటరామిరెడ్డి 149వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఆవుల అరవిందరెడ్డి, జిల్లా కో కన్వీనర్ గోగుల చంద్రశేఖర్ మాట్లాడారు. 1917 సంవత్సరంలో స్థాపించిన రెడ్డి హాస్టల్ నిజాంకాలంలో తెలంగాణ పునర్ వికాసానికి కృషిచేసిన కేంద్రమని, రెడ్డిహాస్టల్ కుల, మత బేధం లేకుండా అన్ని వర్గాలవారికి చేయూతనిచ్చిందన్నారు. ఈ సంస్థను ఇప్పటికి విజయవంతంగా నడిపిస్తున్న పాలక మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, శ్రీను, రోహిత్, సాయిరాం, గోపి, శ్రీను పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

మోదీ ఆధ్వర్యంలో సువర్ణపాలన: బీజేపీ

కొణిజర్ల: ప్రధాన నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ప్రజలకు సువర్ణపాలన అందుతోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు గెంటేలా విద్యాసాగర్, మేకల నాగేంద్ర తెలిపారు. మంగళవారం కొణిజర్లలో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని అధికారకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నరేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అక్టోబరు 2కు నిర్మాణాలు పూర్తి కావాలి

మరుగుదొడ్డి లేని వారికి ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తాం: ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు


నిర్మాణాలు పరిశీలిస్తున్న ఎంపీడీవో

రఘునాథపాలెం: అక్టోబరు రెండో తేదీ వరకు మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, లేకపోతే ప్రభుత్వ పథకాలు అమలు కావని ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లో లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని వారి నుంచి ఒప్పంద పత్రాలు తీసుకున్నారు. ఒప్పందం తీసుకున్న వారికి ఐకేపీ ద్వారా లోన్ మంజూరు చేయించి మరుగుదొడ్డి నిర్మాణాలను వేగవంతం చేయనున్నామని ఎంపీడీవో తెలిపారు. పారిశుద్ధ్యం లోపించి గ్రామాలకు గ్రామాలు మంచాన పడ్డ సందర్భాలు ఉన్నాయని అన్నారు. అనారోగ్యం పాలై ఆసుపత్రులకు ఖర్చు చేసే డబ్బులతో మరుగుదొడ్లు నిర్మించుకోవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో ఈవోఆర్డీ రాజేశ్వరి, కార్యదర్శులు సూర్యనారాయణ, పవన్‌కుమార్, ఐకేపీ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

● తాగునీరు వృథా..


బోనకల్లు రోడ్డులో పైపులైను లీకై వృథాగా పోతున్న నీరు

కార్పొరేషన్: పైపులైన్ల లీకై నీరు రహదారులపై చేరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. నగరంలోని బోనకల్లు రోడ్డులోని పైపులైన్ పగిలిపోయి నీరు వృథాగా రహదారిపైకి చేరింది. రహదారిపై నీరు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

16వ డివిజన్‌లో సీసీ రహదారికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

కార్పొరేషన్: 16వ డివిజన్‌లో రూ. ఐదు లక్షలతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులకు ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పాపాలాల్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని అన్ని రహదారులు విస్తరించి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, పగడాల నాగరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు తాజుద్దీన్, రెహమాన్ పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు ఎంఆర్ టీకాలు


విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

ఎడ్యుకేషన్: నగరంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రుబెల్లా, మీజిల్స్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య పాల్గొని మాట్లాడారు. అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు ఈ టీకా వేస్తున్నారని తెలిపారు.

కలెక్టర్‌కు దమ్మాయిగూడెం సర్పంచ్ ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్ జ్యోతి

కలెక్టరేట్: తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ మాళోతు జ్యోతి తనకు జరిగిన అన్యాయంపై మంగళవారం కలెక్టర్ లోకేష్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈనెల 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొందరి ప్రమేయంతో గ్రామ వీఆర్వో తాను ఎగురవేయాల్సిన జాతీయ జెండాను నిబంధనలకు విరుద్ధంగా ఎగురవేశారని తెలిపారు. రాజ్యాంగం ద్వారా తనకు కలిగిన హక్కుకు భంగం కలిగించాడని ఆమె ఫిర్యాదు చేశారు. ఈ విషయమై విచారణ నిర్వహించి సంబంధిత వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్‌ను కోరారు.

ఇసుక వాహనాల సీజ్

క్రైం: నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం సీజ్ చేశారు. రఘునాథపాలెంలో ఇసుక రవాణ చేస్తుండగా స్వాధీనం చేసుకున్నామని వారు తెలిపారు.

రెండు ట్రాక్టర్లు సీజ్

రఘునాథపాలెం: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం రఘునాథపాలెం ఎస్ఐ తుమ్మా గోపీ సీజ్ చేశారు. రఘునాథపాలెం క్రాస్‌రోడ్డువద్ద తనిఖీలలో భాగంగా ఈట్రాక్టర్లను పట్టుకున్నట్లుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవైంది'

కమాన్‌బజార్: రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఐద్వా రాష్ట్ర నాయకురాలు మెరుగు రమణ అన్నారు. మంగళవారం నగరంలోని పాండురంగాపురంలో ఐద్వా డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం విక్రయాలపైనే ఆధారపడిందని అన్నారు. విచ్చలవిడి మద్యంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళా సాధికారతకు చట్టం చేయాలన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు పద్మ, ముక్కపాటి నాగమణి, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బత్తిన్ని ఉపేంద్ర, ఎస్‌కే. షాకీర్, పి. నాగమణి, పి. రమణ, టి. చంద్రకళ, నీలమ్మ, రాములమ్మ, కే. నాగమణి, పద్మ, సర్వరాబి, రెహానా, రమ, స్థానిక నాయకులు ఉపేందర్, ఆనందరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెరుగు రమణ, పాల్గొన్న సభ్యులు

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	46
వంకాయ	34
బెండకాయ	30
పచ్చిమిర్చి	26
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	15
దొండకాయ	24
పొట్లకాయ	20
దోసకాయ	30
చిక్కుడు	44
గోరుచిక్కుడు	44
క్యాబేజీ	24
ములక్కాయ(1)	5
ఆలుగడ్డ	14
చామగడ్డ	40
క్యారెట్	60
బీట్‌రూట్	30
ముల్లంగి	40
కంద	60
బీన్స్	80
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	35

- ఖమ్మం స్పోర్ట్స్

'షోయబుల్లా ఖాన్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి'

మయూరి సెంటర్: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన షోయబుల్లాఖాన్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నగర అధ్యక్షుడు రుద్రప్రదీప్ ఆధ్వర్యంలో మంగళవారం షోయబుల్లా ఖాన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ తెలంగాణ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఉద్యమకారులను అవమానిస్తూ నిజాం నవాబులకు భజన చేస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కే. ఉపేందర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కొలిపాక శ్రీదేవి, కూతురు మురళీ, బోయినపల్లి శేఖర్, సైదావతి, జానీ, హుస్సేన్, వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

'రాజకీయ శక్తిగా మాలలు ఎదగాలి'

బైపాస్‌రోడ్డు: రాజ్యాధికార లక్ష్యంతో మాలలందరూ ఐక్య ఉద్యమాలు సాగించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న కాలంలో మాలలు బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. ప్రత్యేకించి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఏకతాటిపై నిలిచి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, ప్రతాప్, బాల, సంగయ్య, సుధాకర్, మనోహర్, రవి పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

నేలకొండపల్లి: మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను మంగళవారం మండలంలోని అభిమానులు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లిలోని అరవిందా డిజిటల్ స్టూడియోలో కేక్‌ను కట్ చేశారు. అభిమానులు మిఠాయిలు పంచుకున్నారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో రామగిరి రవి, రాజపుత్ర సీతారాం సింగ్, తోట నర్సింహారావు, మామిడి ఉదయ్, సైదులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ సమాచారం

ఎంపీడీవో	94409 06914
తహసీల్దార్	98499 06080
సీఐ	94409 04302
ఎస్ఐ	94407 95308
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	97013 63997
ఆర్‌అండ్‌బీ ఏఈ	99484 31149
పీఆర్ ఏఈ	99896 13068
ఎంఈవో	98484 64962
ఏపీవో	80085 75969
ఏవో	99519 01328
ఈవోఆర్‌డీ	70939 23929
డిప్యూటీ తహసీల్దార్	90528 88889
సర్వేయర్	96610 49473
ఏఎస్‌వో	99088 18216
ఏపీఎం	99635 54678
పీహెచ్‌సీ డాక్టర్	89851 89697
పశువైద్యాధికారి	99893 45885
సొసైటీ సీఈవో	80966 09575
పెద్దతండా సెక్రటరీ	99487 45299
సివిల్ సప్లయీస్ డీటీ	98857 01688
ఆర్ఐ 1	99510 11986
ఆర్ఐ 2	99668 35444
ఐసీడీఎస్ - సీడీపీవో	94408 14448
సాక్షర భారత్ ఎంసీవో	97038 84948

ప్రైవేట్ చికిత్సా కేంద్రం సీజ్

కేంద్రం నిర్వాహకుడిపై డీఎంహెచ్‌వో ఆగ్రహం

పడకలు తొలగించాలంటూ ఆదేశం

నేలకొండపల్లి: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న సమత ఆరోగ్యకేంద్రాన్ని, ప్రైవేటు ల్యాబ్‌ను డీఎంహెచ్‌వో కొండల్‌రావు తనిఖీచేశారు. నేలకొండపల్లి సీహెచ్‌సీని మంగళవారం తనిఖీ చేసిన అనంతరం డీఎంహెచ్‌వో నేలకొండపల్లిలోని సమత ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ పడకలు ఏర్పాటు చేసి చికిత్స నిర్వహించడం అందునా పసిపాపకు సెలైన్ ఎక్కిస్తున్నది చూసి ఆర్‌ఎంపీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పడకలు తొలగించాలని కేంద్రం నిర్వాహకుడు తానీషాను ఆదేశించారు. అంతే గాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా చికిత్సా కేంద్రంలో నిర్వహిస్తున్న ల్యాబ్‌ను సీజ్ చేశారు. గ్రామీణ వైద్యులు పడకలు ఏర్పాటు చేసి వైద్యం చేయటం, అనుమతులు లేకుండా ల్యాబ్‌లను నిర్వహించటం నేరమన్నారు. ఆర్‌ఎంపీ కూర్చునే క్యాబిన్‌ను మినహాయించి మొత్తం సీజ్ చేయాలంటూ సిబ్బందిని ఆదేశించారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయ పరిపాలనాధికారి డాక్టర్ టి.రాజేష్, డాక్టర్. సురేష్, డాక్టర్.కె.రాజేష్, డాక్టర్.మురళీ, సిబ్బంది డీఎంహెచ్‌వో వెంట ఉన్నారు.





ఆర్‌ఎంపీపై ఆగ్రహం వ్యక్తచేస్తున్న డీఎంహెచ్‌వో , ల్యాబ్ సీజ్ చేస్తున్న సిబ్బంది

నేడు మండలపరిషత్
సర్వసభ్య సమావేశం

తిరుమలాయపాలెం: మండలపరిషత్ సర్వసభ్య సమావేశంనేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో ఎన్.వెంకటపతిరాజు తెలిపారు. ఎంపీపీ అశోక్ అధ్యక్షతన జరిగే సమావేశం జరుగుతుందని మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

'మరుగుదొడ్డి నిర్మించుకోవాలి'

ఖమ్మంరూరల్: ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఈవోఆర్‌డీ ప్రభాకరరావు అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో మంగళవారం మోడల్‌టాయ్‌లెట్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసంర్భంగా ఆయన మాట్లాడుతు వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకోవడం వల్ల అంటు వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. బహిరంగ మలవిసర్జన చాలా ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, కార్యదర్శి రమణ, గ్రామపెద్దలు కృష్ణారావు, ఈవోపే సునిత, పాల్గొన్నారు

పెద్దమ్మతల్లి ఆలయానికి రూ.72వేల విరాళం

కారేపల్లి: కారేపల్లి మండల కేంద్రంలో వున్న పెద్దమ్మతల్లి ఆలయానికి మహబూబాబాద్ జిల్లా డోర్నకర్ మండలం ఉయ్యాలవాడకు చెందిన ఎన్ఆర్ఐ వాణి దంపతులు రూ.72 వేల రూపాయాలను విరాళంగా అందచేశారు. మంగళవారం ఆమె ఆలయానికి వచ్చి అమ్మవారికి డాలర్లతో కూడిన దండలను అమ్మవారి మెడలో అలంకరించారు. శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదివిన వాణి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. మంగళవారం ఆలయానికి వచ్చిన వాణి అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మండెపుడి రాణి, ఆలయకమిటి అధ్యకులు మండెపుడి శ్రీనివాస్‌రావు, ఆలయపూజారి ఈశ్వరశాస్త్రీ, ముక్కవెంకటేశ్వర్లు, తురుకరాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న ఎన్ఆర్ఐ వాణి

బస్సుల సంఖ్య పెంచాలి

తిరుమలాయపాలెం: మండలంలోని పలు ప్రాంతాలనుంచి కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థులకు సరిపడా ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ పాలేరు డివిజన్ అధ్యక్షుడ మస్తాన్ తెలిపారు. మంగళవారం మండలంలోని పిండిప్రోలులో సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిగ్రామానికి బస్ సౌకర్యం కలిపించాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు పెంచాలన్నారు.ఈ నెల 24న ఆర్‌ఎం కార్యాలయంను ముట్టడించనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు నగేష్, శ్రీకాంత్, మనోజ్, వెంకట్, ఆది, కార్తీక్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెతో మూతపడ్డ బ్యాంకులు

నేలకొండపల్లి: డిమాండ్ల పరిష్కారం కోసం బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె చేయటంతో మండలంలోని ప్రభుత్వరంగ బ్యాంకులు మూతపడ్డాయి. దీంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల ధర్నా, ర్యాలీ

వైరా: దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా సేవకులు (జీడీఎస్) చేపట్టిన సమ్మె ఏడోరోజుకు చేరింది. వైరా సబ్‌పోస్టాఫీసు పరిధిలోని 22 గ్రామీణ తపాలా ఉద్యోగులు ఏడురోజుల నుంచి సమ్మెలో పాల్గొంటారు. తపాలా ఉద్యోగులు మంగళవారం వైరా సబ్‌పోస్టాఫీసు ఎదుట ధర్నా, ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి జయరాజు ప్రసంగిస్తూ ఖమ్‌లేష్‌చంద్ర జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలుచేయాలని, జీడీఎస్‌లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వై.పట్టాభిరామయ్య, ఉపాధ్యక్షుడు హరినాథ్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో అభివృద్ధి శూన్యం

కుటుంబం చేతిలో బందీగా రాష్ట్రం

టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే..

రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి

నేలకొండపల్లి: ప్రత్యేక తెలంగాణ వస్తే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్న ప్రజల ఆశ, ఆశగానే మిగిలిపోయిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. నేలకొండపల్లిలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి శూన్యమని, జరిగిన కొద్ది అభివృద్ది కూడా కేంద్రం నిధులతోనే జరిగిందన్నారు. రాష్ట్రం కేసీఆర్ కుటుంబం చేతిలో బందీగా మారిందని ఆరోపించారు. తెలంగాణాలో టీఆర్‌ఎస్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయమన్నారు. తెలంగాణాలో రాచరికం పురుడు పోసుకుందని, నియంత పాలన సాగుతుందన్నారు. గడీల భజన చేసే కవులు, కళాకారులు తయారయ్యారని, అది రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. తెలంగాణా ప్రజలు బీజేపీని ప్రత్యామ్నాయంగా చూస్తున్నారన్నారు. బూతు స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని శ్రీధర్ రెడ్డి కార్యకర్తలను కోరారు. తెలంగాణా ఉద్యమకారుల చరిత్రను, షోయబుల్లా ఖాన్ చరిత్రను తెలంగాణాలో పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణా విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని, అందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవటానికి బీజేపీ కార్యకర్తలు దశలవారీ ఉద్యమాలు చేయాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నున్నా రవి, జిల్లా నాయకులు కనమర్లపూడి ఉపేందర్‌రావు, భవనాశి దుర్గారావు, గోరెంట్ల నారాయణ, నెల్లూరి వీరబాబు, మన్నె కృష్ణారావు, కోటి హనుమంతరావు, సూరేపల్లి సుధాకర్ రావు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్.షర్ఫుద్దీన్, వివిధ గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

టీఎస్‌సీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు శశిధర్

తిరుమలాయపాలెం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగించే సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తిరుమలాయపాలెంలో సెప్టెంబర్1 ఉపాధ్యాయ ఉద్యోగులు తలపెట్టిన సామూహిక సెలవు పోస్టర్‌ను ఎంఈవో సత్యనారాయణ ఆవిష్కరించారు. శశిధర్ మాట్లాడుతు 2014 సెప్టెంబర్1నుంచి అమలవుతున్న సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవనహక్కును కాలరాసే పింఛన్ విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. సెప్టంబర్1, 2004లో సీపీఎస్ అమల్లోకి వచ్చిన రోజును ఉద్యోగుల దుర్దినంగా ప్రకటించారు. సీపీఎస్ విధానంను రద్దుచేయాలని కోరుతు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవుపెట్టి దీక్ష కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమలో సీపీఎస్ ఉద్యోగులు డి.రాములు, రవికిరణ్, రెవెన్యూ అధికారుల సంఘం జిల్లాఅధ్యక్షుడు మన్నె గురుమూర్తి, తేజావత్ కేశ్యా, సీపీఎస్ సంఘం బాద్యులు రంగనాధ్, సుదర్శన్, కెసంపత్, బోజరాజు, నాగరాజు, వీరబాబు, కిరణ్‌కుమార్, ఏఎన్‌ఎంలు ఉమారాణి, సీత, జ్యోతి, రాణి పాల్గొన్నారు.